మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 93 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 4 ఏప్రిల్ 2025 | వెల : 2-00



## కొత్త అవకాశాలను అధ్యయనం చేస్తున్నాం

- డొనాల్డ్ ట్రంప్ విధించిన 27 శాతం సుంకాల వల్ల ఎదురయ్యే చిక్కులను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాం
- వికసిత భారత్‌ను దృష్టిలో పెట్టుకొని.. దేశంలోని పరిశ్రమలు, ఎగుమతిదారులతో సహా వాటాదారులతో చర్చలు జరుపుతున్నాం
- అమెరికా కొత్త వాణిజ్య విధానం వల్ల కలిగే అవకాశాలను సైతం అధ్యయనం చేస్తుంది

# అసత్య ప్రచారానికి తిప్పికొట్టాలి



- మంత్రులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు
- ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర
- పవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోంది
- సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారు
- మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారు

స్వర్ణసాగరం అమరావతి

పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం.. పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ప్రవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే.. బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని అన్నారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో - మిగతా3లో

# అందుకే రెడ్ బుక్ పేరెత్తాను

- మంగళగిరిలో పట్టాల పంపిణీ కార్యక్రమం
- పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- రెడ్ బుక్ పేరు చెబితే వైసీపీ నేతలు బెంబేలెత్తుతున్నారని ఎద్దేవా
- జగన్ కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు
- ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు 'పట్టా'భిషేకం
- పేదలకు ఉచితంగా శాశ్వత గృహ పట్టాలు
- గోవిందు అనే వ్యక్తి కుటుంబానికి స్వయంగా పట్టా అందించిన మంత్రి లోకేశ్
- ముఖ్యమైన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందని వెల్లడి
- మంగళగిరిని టీడీపీ కంచుకోటగా మార్చుతానని స్పష్టీకరణ



స్వర్ణసాగరం మంగళగిరి

రెడ్ బుక్ పేరు చెప్పగానే వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చిందని, మరొకరు బాత్రూమ్ లో పడి చేయి విరగ్గొట్టుకున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. తాను రెడ్ బుక్ పేరెత్తితే వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్నారని, చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని - మిగతా3లో

# ముస్లింల హక్కుల పరిరక్షణకే బిల్లు

- ముస్లింల హక్కుల పరిరక్షణకే బిల్లు
- ఇందులో ముస్లిమేతరుల ప్రమేయం లేదు
- 284 సంస్థలు అభిప్రాయాలు తెలిపాయి
- అన్ని వర్గాలనూ సంప్రదించాకే బిల్లు
- రాజ్యసభలో వక్ఫ్ బిల్లుపై చర్చలో కేంద్ర మంత్రి రిజిజు



న్యూఢిల్లీ

*వక్ఫ్ సవరణ బిల్లు-2024ను రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై సుదీర్ఘ చర్చ అనంతరం బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. 288-232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది. వక్ఫ్ సవరణ బిల్లు-2024 (యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవల్‌పమెంట్ (యూఎంఈఈడీ-ఉమీద్)'కు లోక్‌సభ ఆమోదం తెలపడంతో కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.*

## న్యాయమూర్తులంతా ఆస్తుల వివరాలు వెల్లడించాలి

- న్యాయమూర్తుల ఆస్తులపై కీలక నిర్ణయం
- న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కూడా సీజేఐ నిర్ణయం
- ఫుల్‌కోర్టు సమావేశంలో తమ ఆస్తులను భారత న్యాయమూర్తికి వెల్లడించేందుకు అంగీకారం
- గతంలో కూడా సుప్రీం కోర్టు న్యాయమూర్తుల ఆస్తుల వివరాలపై కొంతమేర చర్చ జరిగింది.
- ప్రతి ఏడాదీ క్రమంగా తమ ఆస్తుల వివరాలను భారత ప్రధాన న్యాయమూర్తికి వెల్లడించాలి

# 7 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్



- బకాయిలు చెల్లించాలని పదే పదే విజ్ఞప్తి చేసినా కూటమి సర్కార్ స్పందించడం లేదు.
- ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ
- బకాయిలు భారీగా పేరుకుపోవడంతో సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటన
- "అప్పుల భారం మోయలేక, బాధలు భరించలేక.. ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదు

స్వర్ణసాగరం విజయవాడ

ఈ నెల 7 నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేయనున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసింది. బకాయిలు చెల్లించాలని పదే పదే విజ్ఞప్తి చేసినా కూటమి సర్కార్ స్పందించడం లేదు. దీంతో బకాయిలు భారీగా పేరుకుపోవడంతో సేవలు నిలిపివేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రకటించారు. ఏప్రిల్ 7 నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలను పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించామని తెలిపారు. "అప్పుల భారం మోయలేక, బాధలు భరించలేక.. ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదు. ప్రతీ నెలా నెట్ వర్క్ ఆసుపత్రుల నుంచి రూ.330 కోట్ల రూపాయల సేవలు అందిస్తున్నాం. బకాయిలు చెల్లిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా.. సగం కూడా రావడం లేదు. నెట్ వర్క్ ఆసుపత్రులకు రావాల్సిన బకాయిలు రూ. 3500 కోట్ల వరకూ పేరుకుపోయాయి. మందులు, పరికరాలు అప్పులిచ్చే కంపెనీలు పూర్తిగా నిలిపివేశాయి. బ్యాంకుల నుంచి ఓవర్ డ్రాఫ్ట్‌లో డబ్బులు తెచ్చుకునే పరిస్థితి లేదు. ఆసుపత్రులు వైద్యులకు జీతాలిచ్చే పరిస్థితిలో లేవు' - మిగతా3లో



## చైనాకు అమెరికా సుంకాల దెబ్బ

- భారత్‌కు ఫేవర్ అంటున్న నిపుణులు
- చైనాపై 65 శాతానికి మించి అమెరికా సుంకాలు
- భారత్ పై అమెరికా సుంకాలు 27 శాతమేనంటున్న నిపుణులు
- భారత్‌కు అనుకూలంగా మారనున్న వాణిజ్య పరిస్థితులు
- ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల్లో భారీ వృద్ధికి అవకాశం
- ఎలక్ట్రిక్ వాహన రంగంలో అవకాశాలు

# ఏపీలో ఏఐ అభివృద్ధికి గల అవకాశాలను అన్వేషించాలి



- ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌ను ఏపీకి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు
- భారత్ ఏఐకి త్వరగా అలవాటు పడిందన్న శామ్ ఆల్ట్‌మన్
- భారతీయుల క్రియేటివిటీపైనా ప్రశంసలు

స్వర్ణసాగరం విజయవాడ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దిగ్గజ సంస్థ ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌ను అమరావతికి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఏఐ ఆధారిత అభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా కోరారు. భారతదేశం ఏఐకి త్వరగా అలవాటుపడిందని, భారతీయుల సృజనాత్మకత అద్భుతమని ఆల్ట్‌మన్ చేసిన ట్వీట్ కు చంద్రబాబు స్పందించారు. ఈ మేరకు ఆయనను ఏపీకి ఆహ్వానించారు. ఏఐలో భారత్ దూసుకుపోతోందని శామ్ ఆల్ట్‌మన్ చేసిన వ్యాఖ్యల పట్ల చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. - మిగతా3లో

మా రణం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/15906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# చైనాకు అమెరికా సుంకాల దెబ్బ



అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, అమెరికా సుంకాల భారం చైనాపై ఎక్కువగా పడుతోంది. దీనివల్ల భారతీయ ఎగుమతులకు కొత్త అవకాశాలు తెరుచుకోనున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. చైనాపై అమెరికా సుంకాలు 65% లేదా అంతకంటే ఎక్కువ ఉండగా, భారత్‌పై సుంకాలు 27% మాత్రమే ఉన్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులకు మరింత గిరాకీ లభిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మార్కెట్ వర్గాల ప్రకారం... ముఖ్యంగా సాంకేతిక ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, రత్నాలు, ఆభరణాలు, వస్త్రాలు వంటి రంగాల్లో భారత్ దూసుకుపోయే అవకాశం ఉంది. ఈ విషయంపై ఈవై ఇండియా ట్రేడ్ పాలసీ లీడర్ అగ్నేశ్వర్ సేన్ మాట్లాడుతూ, ఇతర ప్రాంతీయ ఎగుమతిదారులపై తీవ్ర ప్రభావం చూపే రంగాలలో భారతదేశానికి పోటీతత్వం పెరిగే అవకాశం ఉంది అన్నారు. అంతేకాకుండా, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి సప్లై చెయిన్ వ్యవస్థలను పునర్నిర్మించాలని, ఆసియాలోని ఎఫ్ టీఏ భాగస్వాములతో సహకరించాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ 10 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేసింది. రాబోయే సంవత్సరాల్లో పాలసీ మద్దతు, అనుకూల పన్ను విధానం ఉంటే ఈ సంఖ్య 100 బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని ఐసీఈఏ అంచనా వేసింది. భారత్, అమెరికా మధ్య సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరితే, భారత ఎలక్ట్రానిక్స్ వాణిజ్యం మరింత వృద్ధి చెందుతుందని ఐసీఈఏ ఛైర్మన్ పంకజ్ మొహింద్రూ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తక్కువ ధర కలిగిన కార్ల విభాగంలో భారతదేశ ఎలక్ట్రిక్ వాహన రంగం అమెరికా మార్కెట్‌లో ఎక్కువ వాటాను పొందే అవకాశం ఉందని ఈవై ఇండియా పార్టనర్ సౌరభ్ అగర్వాల్ అన్నారు. 2023లో చైనా ఆటో మొబైల్, విడిభాగాల ఎగుమతులు 17.99 బిలియన్ డాలర్లుగా ఉండగా, భారత్ ఎగుమతులు 2.1 బిలియన్ డాలర్లు మాత్రమే. ఈ వ్యత్యాసాన్ని అధిగమించడానికి ప్రభుత్వం పీఎల్ఐ పథకాన్ని మరింత మెరుగుపరచాలని నిపుణులు సూచిస్తున్నారు. అమెరికా సుంకాల నేపథ్యంలో చైనాకు ఎదురుదెబ్బ తగలడం, భారత్‌కు కలిసిరావడం అనేది ఆర్థికంగా ఒక ముఖ్య పరిణామం అని... దీనిని సద్వినియోగం చేసుకుంటే, భారతీయ ఎగుమతులు కొత్త శిఖరాలను అధిరోహించగలవని నిపుణులు పేర్కొన్నారు.

## 'సుప్రీం' తీర్పును అంగీకరించబోం..

# నోట్ల కట్టలతో దొరికిన జడ్జిని ఏం చేశారు?

**న్యూఢిల్లీ :** పశ్చిమ బెంగాల్‌లో 25 వేల మంది టీచర్ల నియామకాలను రద్దుచేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. న్యాయ వ్యవస్థపై తమ ప్రభుత్వానికి అపారమైన గౌరవం ఉందని.. అయినప్పటికీ ఈ తీర్పును అంగీకరించబోమని అన్నారామె. ఈ దేశ పౌరురాలిగా నాకు ప్రతీ హక్కు ఉంటుంది. అలా.. మానవతా ధృక్పథంతో నా అభిప్రాయం తెలియజేస్తున్నా. న్యాయమూర్తులపై అపారమైన గౌరవం ఉన్నప్పటికీ ఈ తీర్పును నేను అంగీకరించబోను. అయినప్పటికీ ప్రభుత్వపరంగా కోర్టు చెప్పినట్లు నడుచుకుంటాం. స్కూల్ సర్వీస్ కమిషన్‌ను రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ తిరిగి ప్రారంభించాలని కోరినట్లు తెలిపారామె. ఈ క్రమంలోనే ఢిల్లీ నోట్ల కట్టల జడ్జి అంశాన్ని ఆమె ప్రస్తావించారు. ఒక సిట్టింగ్ జడ్జి నివాసంలో నోట్ల కట్టలు దొరికితే కేవలం ట్రాన్స్‌ఫర్‌తో సరిపెడతారా?. అదే నియామకాల్లో మోసం జరిగిందని మొత్తం ప్రక్రియనే రద్దు చేస్తారా?. అలాంటప్పుడు వీళ్లను(అభ్యర్థులను) ఎందుకు బదిలీతో సరిపెట్టకూడదు అని మమతా అన్నారు. అలాగే.. నియామకాల రద్దుకు సంబంధించి ఆదేశాలు ఇచ్చిన తొలి జడ్జి ఇప్పుడు బీజేపీ ఎంపీగా(అభిజిత్ గంగోపాధ్యాయను



ఉద్దేశించి..) ఉన్నారని, ఈ తీర్పు వెనుక బీజేపీ, సీపీఎంల కుట్ర దాగుంది అని అన్నారామె. బెంగాల్ విద్యా వ్యవస్థ కుప్పకూల్చాలని బీజేపీ ఉవ్విళ్లూరుతోందని మండిపడ్డారామె. బెంగాల్‌లో 25 వేల మంది టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ నియమకాలను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఇవాళ సుప్రీం కోర్టు ఆ తీర్పును సమర్థించింది. ఈ నియామకాల ప్రక్రియ మొత్తం మోసపూరితంగా జరిగినట్లు స్పష్టమవుతోంది. తిరిగి సరిదిద్దుకోలేని కళంకం ఇది. ఎలాంటి మోసానికి పాల్పడకుండా ఎంపికైన అభ్యర్థులు కూడా బాధపడాల్సి వస్తోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. హైకోర్టు తీర్పు విషయంలో ఎలాంటి జోక్యం చేసుకోబోమని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ స్పష్టం చేసింది. అయితే సుప్రీం కోర్టు వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మమతా బెనర్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరి కారణంగా.. అంతమందిని శిక్షించడం ఏంటని ప్రశ్నించారామె. ఇది కేవలం 25 వేల మంది అభ్యర్థులకు మాత్రమే సంబంధించిన విషయం కాదని.. వాళ్ల కుటుంబాలకు సంబంధించిన అంశమని అన్నారామె. 2016లో జరిగిన 25 వేల టీచర్ల నియామకాల్లో అక్రమాలు జరిగినట్లు గతంలో పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన కలకత్తా హైకోర్టు ఈ నియామకాలను రద్దు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈక్రమంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకునేందుకు సరైన కారణాలు లేవని పేర్కొంది. మూడు నెలల్లో కొత్తగా టీచర్ల నియామకాలు చేపట్టాలని ఆదేశించింది.

# రాజ్యసభలో వక్ఫ్ బిల్లు

-మొదటిపేజీ తరువాయి

ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ప్రతిపక్షాల ఆరోపణలనూ ఖండించారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. "బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరిపాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది" అని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తు లు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తు ల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణలో లోపాలను, దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ సవరణ బిల్లును తెచ్చినట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని, వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లింలకు మాత్రమే చెందుతాయని స్పష్టంచేశారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా 284 సంస్థలు తమ అభిప్రాయాలను తెలిపాయని, కోటి మందికి పైగా ప్రజలు వినతిపత్రాలు అందించారని వెల్లడించారు. అందరితో సంప్రదింపులు జరిపిన తర్వాతే మైనారిటీ వ్యవహారాల శాఖ ఈ సవరణ బిల్లును రూపొందించిందని రిజిజు స్పష్టం చేశారు. సభ్యులందరూ బిల్లుకు మద్దతు తెలుపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టి, మతపరమైన ఏకీకరణ కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అబద్ధాల ఆధారం గా సవరణ బిల్లును రూపొందించారని, ఆరు నెలలుగా బీజేపీ వక్ఫ్ బిల్లుపై దుష్ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. రాజ్యసభలోనూ 8 గంటల పాటు చర్చ జరిపేందుకు



అవకాశమిచ్చారు. గురువారం అర్ధరాత్రి దాటేవరకూ చర్చ జరుగుతూనే ఉంది.

### ముస్లిం మహిళలను ద్వితీయ శ్రేణి పౌరుల్ని చేసిన కాంగ్రెస్: నడ్డా

కేంద్రంలో చాలా కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశంలోని ముస్లిం మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చేసిందని బీజేపీ అధ్యక్షుడు, రాజ్యసభాపక్ష నేత జేపీ నడ్డా ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా రాజ్యసభలో ఆయన మాట్లాడారు. ట్రిపుల్ తలాక్‌ను నిషేధించడం ద్వారా మోదీ సర్కారు ముస్లిం మహిళలను ప్రధాన స్రవంతిలోకి తీసుకొచ్చిందన్నారు. ఈజిప్టు, సూడాన్, బంగ్లాదేశ్, సిరియా వంటి ముస్లిం దేశాల్లో చాలా ఏళ్ల కిందటే ట్రిపుల్ తలాక్‌ను నిషేధించగా.. భారత్‌లో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిందేమీ లేదన్నారు. వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వం ఏమీ తీసుకోదని, వాటి దుర్వినియోగాన్ని మాత్రమే అడ్డుకుంటుందని చెప్పారు. కాగా, కాంగ్రెస్ ఎంపీ సర్ఫరాజ్ అహ్మద్, శివసేన (ఉద్ధవ్ వర్గం) ఎంపీ సంజయ్ రౌత్ వక్ఫ్ బిల్లును వ్యతిరేకించారు. ట్రంప్ వేస్తున్న ప్రతీకార సుంకాల నుంచి దృష్టి మరల్చేందుకే మోదీ సర్కారు వక్ఫ్ బిల్లు తీసుకొచ్చిందని.. అందుకే పేద ముస్లింలపై ఎనలేని ప్రేమ చూపుతోందని రౌత్ అన్నారు. ఇండి కూటమి సభ్యులు వక్ఫ్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది రాజ్యాంగ విరుద్ధమైన బిల్లు అని, ముస్లింలను లక్ష్యంగా చేసుకొని రూపొందించారని ఆరోపించారు.

### 'కర్ణాటకలో పాక్ అనుకూల నినాదాలు'.. సభలో వాగ్యుద్ధం

వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ సభ్యుడు రాధామోహన్ దాస్ అగర్వాల్ చేసిన వ్యాఖ్యలతో రాజ్యసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్యుద్ధం జరిగింది. కర్ణాటకలో కాంగ్రెస్ నేత రాజ్యసభకు ఎన్నికైన సమయంలో ఆ పార్టీ శ్రేణులు పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేశారని ఆరోపించారు. ఆ నినాదాలపై అభ్యంతరం వ్యక్తం చేసిన బీజేపీ కార్యకర్తలపై కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ ఆరోపణలు తనపైనే చేశారంటూ కాంగ్రెస్ సభ్యుడు నజీర్ హుస్సేన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ సభ్యుల మధ్య వాగ్యుద్ధం జరిగింది.

వక్ఫ్ బిల్లును ఆమోదించడాన్ని ఆలిండియా ముస్లిం జమాత్ అధ్యక్షుడు మౌలానా షాబుద్దీన్ రజ్వీ బరేల్వి స్వాగతించారు. ఈ బిల్లుతో ముస్లింల్లోని అణగారిన వర్గాలకు ఆర్థిక ఊరట లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిల్లుకు అనుకూలంగా ఓటేసిన లోక్‌సభ సభ్యులకు, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

వక్ఫ్ బిల్లుపై బీజేడీ మాట మార్చింది. రాజ్యసభలో బీజేడీకి ఏడుగురు సభ్యులున్నారు. బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. గురువారం మాత్రం తమ సభ్యులు మనస్సాక్షి ప్రకారం ఓటు వేయొచ్చని తెలిపింది. ఎంపీలకు విప్ జారీ చేయబోమంది.

## భర్తపై భార్య దాడి

## సీసీటీవీలో రికార్డు .. కోర్టుకు సమర్పించిన భర్త

**భోపాల్ :** ఓ భార్య చాలా పైశాచికంగా, క్రూరంగా ప్రవర్తించింది. ఆమె అలా చేస్తున్న విషయం బయటికి చెప్తే.. ఈ సమాజం నమ్ముతుందో లేదో అని ఓ భర్త కెమెరాలను నమ్ముకున్నాడు. తనపై ప్రతి రోజు తన భార్య జరుపుతున్న హింసను ఎలాగైనా బయటపెట్టాలని తన బెడ్‌రూమ్‌లో రహస్య కెమెరా పెట్టాడు. ఎప్పటిలానే తన ఆ భార్య తన భర్తపై బెడ్ మీద హింసించడం మొదలుపెట్టింది. ఆ దృశ్యాలన్ని ఆ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ఆ వీడియో తీసుకొని.. భర్త నేరుగా వెళ్లి పోలీసులకు చూపించాడు. దాంతో పోలీసులు కూడా ఆశ్చర్యపోయి.. వామ్మో ఈమె మామూలు ఆడది కాదంటూ ఆమెపై కేసు నమోదు చేశారు. ఇంతకీ ఆ భార్య ఎలా వేధించింది, ఎందుకు హింసింది అనే విషయానికి వస్తే.. మధ్యప్రదేశ్‌లోని పన్నాలో ఇద్దరు దంపతులు కాపురం ఉంటున్నారు. కాగా, ఆ భార్యకు డబ్బు పిచ్చి, డబ్బు, బంగారం, వెండి ఇవ్వాలంటూ తరచూ భర్తను వేధించేది. చాలా సార్లు తన తల్లి సమక్షంలోనే దాడి కూడా చేసేది. తన భార్య చేస్తున్న హింసను తట్టుకోలేకపోయిన అతను రహస్య కెమెరాలు పెట్టి, తన భార్య నిజ స్వరూపం, తనను ఎలా కొట్టి హింసిస్తుందో ఈ సమాజానికి తెలిసేలా చేశారు. తన భార్య ఈ విధంగా తనను శారీరంగా వేధిస్తోందంటూ ఆ వీడియో చూపించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా, ఆ మహిళ తన భర్తపై దాడి చేస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## కొత్త అవకాశాలను అధ్యయనం చేస్తున్నాం



**న్యూఢిల్లీ :** అమెరికా దేశాధ్యక్షుడిగా పాలన పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు పరస్పర సుంకాలు విధిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ అంశంపై భారత వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం స్పందించింది. డొనాల్డ్ ట్రంప్ విధించిన 27 శాతం సుంకాల వల్ల ఎదురయ్యే చిక్కులను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని వెల్లడించింది. అలాగే అమెరికా కొత్త వాణిజ్య విధానంలోని అభివృద్ధి కారణంగా తలెత్తే కొత్త అవకాశాలను సైతం అధ్యయనం చేస్తున్నామని తెలిపింది. వికసిత భారత్‌ను దృష్టిలో పెట్టుకొని.. దేశంలోని పరిశ్రమలు, ఎగుమతిదారులతో సహా వాటాదారులతో చర్చలు జరుపుతూన్నామని వివరించింది. అలాగే సుంకాల అంచనాలతో పాటు ఎదురయ్యే పరిస్థితులను సైతం అంచనా వేస్తున్నామని పేర్కొంది. అమెరికా కొత్త వాణిజ్య విధానం వ్లల కలిగే అవకాశాలను సైతం అధ్యయనం చేస్తుందని తెలిపింది. ఇక అమెరికా అధ్యక్షుడు అన్ని వాణిజ్య భాగస్వాముల నుంచి దిగుమతులపై 10 నుంచి 50 శాతం వరకు అదనపు విలువలకు తగ్గట్లుగా సుంకాలు విధిస్తూ పరస్పర సుంకాలపై ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారని వాణిజ్యం, పరిశ్రల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2025, ఏప్రిల్ 5వ తేదీ నుంచి 10 శాతం బేస్ లైన్ సుంకం అమల్లోకి వస్తుందంది. ఏప్రిల్ 9వ తేదీ నుంచి అదనపు విలువలకు తగ్గట్లు విధుల సుంకం అమల్లోకి రానుందని పేర్కొంది. భారత్ నుంచి దిగుమతులపై 27 శాతం సుంకాన్ని యూఎస్ దేశాధ్యక్షుడు ట్రంప్ విధించారు. అలాగే యూరోపియన్ యూనియన్‌కు 20 శాతం, జపాన్‌కు 24 శాతంతోపాటు దక్షిన కొరియాకు 25 శాతం సుంకం విధించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ మీడియాలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తన స్నహితుడని తెలిపారు. తమతో ఆయన సరిగ్గా వ్యవహరించడం లేదన్నారు. వాళ్లు మా నుంచి 52 శాతం సుంకం వసూల్ చేస్తున్నారన్నాని చెప్పిన సంగతి తెలిసిందే.

## న్యాయమూర్తులంతా ఆస్తుల వివరాలు వెల్లడించాలి



**న్యూఢిల్లీ :** న్యాయమూర్తుల ఆస్తుల వివరాలకు సంబంధించి కీలక నిర్ణయం వెలువడింది. ఫుల్ కోర్టు సమావేశంలో ఆస్తుల వివరాల వెల్లడికి న్యాయమూర్తులు ఏకగ్రీవంగా అంగీకారం తెలిపారు. ప్రతి ఏడాదీ క్రమంగా తమ ఆస్తుల వివరాలను భారత ప్రధాన న్యాయమూర్తికి వెల్లడించడానికి న్యాయమూర్తులు అంగీకరించారు. న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కూడా సీజేఐ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు లభించిన నేపథ్యంలో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించడంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఫుల్‌కోర్టు సమావేశంలో తమ ఆస్తులను భారత న్యాయమూర్తికి వెల్లడించేందుకు అంగీకరించారు. గతంలో కూడా సుప్రీం కోర్టు న్యాయమూర్తుల ఆస్తుల వివరాలపై కొంతమేర చర్చ జరిగింది. 2009లో న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను స్వచ్ఛందంగా వెల్లడించాలని కొంతమంది పేర్కొన్నారు. దానిపై ఒత్తిడి పెరిగినప్పటికీ ఆస్తుల ప్రకటన అనేది స్వచ్ఛందంగా ఎవరైనా వెల్లడించవచ్చు కానీ... కచ్చితంగా వెల్లడించాలన్న నియమం లేదు. న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించి అనేక చర్చలు జరిగాయి. ఆ సమయంలో పలువురు న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు ముందుకు వచ్చారు కూడా. కానీ మరికొందరు మాత్రం దాన్ని వ్యక్తిగత స్వేచ్ఛగా భావించారు. అయితే ప్రస్తుతం ఫుల్ కోర్టు సమావేశంలో ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా అంగీకరించడం ఇదే తొలిసారి. దీని వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగే అవకాశం ఉంది అనేది జడ్జిలు చెబుతున్నారు. న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటన అనేది చారిత్రాత్మకమైన నిర్ణయం. ఇంతకు ముందు కేవలం సీబీఐ మాత్రమే ఆస్తుల వివరాలను వెల్లడించడం జరిగేది.. కానీ వాటిని వెబ్‌సైట్‌లో పెట్టలేదు. కానీ ఇప్పుడు సీజేఐ, ఇతర న్యాయమూర్తులు అందరూ కూడా తమ ఆస్తుల వివరాలను వెల్లడించాలని నిర్ణయించుకున్నారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి ముగ్గురు న్యాయమూర్తుల కమిటీని ఏర్పాటు చేశారు. జస్టిస్ యశ్వంత్ వర్మకు కొంతకాలం పాటు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలను అప్పగించకూడదని కూడా నిర్ణయించారు. జస్టిస్ యశ్వంత్ వర్మ 2014 అక్టోబర్ లో అలాహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అలహాబాద్ హైకోర్టులో జడ్జీగా ఏడేళ్లు పనిచేసిన తర్వాత, 2021 అక్టోబర్ 11న దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆయన చాలా కీలక తీర్పులు ఇచ్చారు. అయితే ఆయన తన ఇంట్లో దొరికిన తన డబ్బు తనది కాదని అంటున్నారు. ఈ ఘటన బయటపడిన తర్వాత న్యాయవ్యవస్థలో జవాబుదారీదనం పై చర్చ పెరిగింది. ఈ క్రమంలో న్యాయవ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వసనీయత పెరిగేలా చేయడానికి కొన్ని సంస్కరణలు అవసరమని చాలా మంది మీడియాలో.. సోషల్ మీడియాలో మాట్లాడటం ప్రారంభిచారు. న్యాయమూర్తులను నియమించే కొలీజియం వ్యవస్థపైనా చర్చ జరుగుతోంది.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# అసత్య ప్రచారానికి తిప్పికొట్టాలి

-మొదటిపేజీ తరువాయి

పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదామని మంత్రులకు సీఎం సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఒక టీటీడీలోనే 4వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని తెలిపారు. స్వర్ణ గ్రామం పేరుతో ఉన్నతాధికారులు పల్లె నిద్ర చేయాలి అని సీఎం ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పల్లెనిద్ర, పల్లె వెలుగు, స్వర్ణ గ్రామం పేర్లు పరిశీలన చేయాలన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ఇచ్చే సంక్షేమ పథకాలు నాలుగు రెట్లు అధికమని చెప్పుకొచ్చారు. ఇంత చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నాం అని కేబినెట్ అనంతరం సీఎం అన్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై కేబినెట్‌లో చర్చించారు. విజన్



2047పైన మంత్రులతో చర్చించారు. శాఖలకు స్వయంప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్‌ను ఎలా వినియోగించాలి, ఆప్కాస్ పైన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసే యోచనపై క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఋషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి ఎలా తీసుకురావాలి అనే అంశంపై చర్చించాలని తెలిపారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఋషికొండ ప్యాలెస్‌ను సందర్శించి అభిప్రాయలు చెప్పాలని మంత్రులతో ముఖ్యమంత్రి అన్నారు.

# అందుకే రెడ్ బుక్ పేరెత్తాను

-మొదటిపేజీ తరువాయి

లోకేశ్ స్పష్టంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేసిందని, తాము అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. తాము ప్రతిపక్ష నేత ఇంటి గేటుకు తాళ్లు కట్టలేదని, తప్పుడు కేసులు బనాయించడం లేదని వ్యాఖ్యానించారు.

**తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే రెడ్ బుక్ పేరు చెప్పా**

కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35 వేల మంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాటమేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సీబీజీ ప్లాంటు ఏర్పాటుచేశాం. అక్కడ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50 వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50 ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరవు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైసీపీ వారికి కడుపు మంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్ లోకి ఎక్కిస్తానని చెప్పా. జగన్ కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ సెక్యూరిటీ జగన్ కు కల్పించాం. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్ళిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్



కు లేదు. ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కడుంది? ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్లు ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటిదారి కోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదని స్పష్టంచేశారు.

**ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు 'పట్టా'భిషేకం**

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఉండవల్లిలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు ఉచితంగా శాశ్వత గృహ పట్టాలను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, 15 సంవత్సరాలుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్రి గోవిందు కుటుంబానికి స్వయంగా వారి ఇంటికి వెళ్లి కొత్త బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు 'పట్టా'భిషేకం చేస్తున్నామని, ముఖ్యమైన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో అటవీ, దేవాదాయ, రైల్వే, ఇరిగేషన్ భూముల్లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ప్రజల కష్టాలను చూశానని, వారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించానని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు మూడు విడతలుగా శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించామని, మొదటి విడతలో 150 గజాల్లోపు ఉంటున్న 3 వేల మందికి పట్టాలు ఇస్తున్నామని, రెండో విడతలో ఎండోమెంట్స్, రైల్వే భూముల్లో నివసించేవారికి, మూడో విడతలో మిగిలిన వారందరికీ పట్టాలు అందజేస్తామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవడానికి గత ఐదేళ్లుగా తన సొంత నిధులతో 26 సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినట్లు లోకేశ్ తెలిపారు. ఉచిత తాగునీటి ట్యాంకర్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణం, కరోనా సమయంలో ఆక్సిజన్, టెలీ మెడిసిన్ సేవలు, ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలు, యువత కోసం క్రీడా పోటీలు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రజలు తనపై నమ్మకంతో 91 వేల భారీ మెజారిటీతో గెలిపించారని, ఇది తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. మంగళగిరిలో 50 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం ద్వారా పార్కులు, రైతు బజార్లు అభివృద్ధి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పైప్ లైన్ ద్వారా గ్యాస్ వంటి ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయని, శ్మశాన వాటికలు అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని, చేనేతలకు కామన్ ఫెసిలిటీ సెంటర్, స్వర్ణకారులకు జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్కు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంగళగిరిని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# విజయనగరంలో వైసీపీ ఖాళీ?

**విజయనగరం :** ఉమ్మడి విజయనగరం జిల్లాలో టీడీపీ మరింత పుంజుకుంటోందా? అంటే అవుననే తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలలోపు వైసీపీ పూర్తిగా ఖాళీ కాబోతుందా? అంటే కూడా అవుననే సమాధానం వినిపిస్తోంది.కురుపాం నుంచి ఎస్ కోట నియోజకవర్గం వరకూ ఎక్కడ చూసినా రాజకీయ వలసలు షరా మాములుగా మారిపోయాయి. మరీ ముఖ్యంగా 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డానికి కష్టించి పని చేసిన హార్డ్ కోర్ ఫ్యాన్ పార్టీ ఫ్యాన్స్ కూడా ఇప్పుడు సైకిల్ బెల్లు కొట్టడానికి రెడీ అంటే రెడీ అంటున్నారట.ఒక్కో ఏరియాలో ఫలానా కావాలన్న షరతులు పెట్టకుండానే ఫ్యాన్ వదిలి సైకిలెక్కుతున్నారట. దీనంతటికీ కారణమేంటని చూస్తే.. అందరి నుంచి దాదాపు ఒకటే మాట వినిపిస్తోందట. ఇన్నాళ్ల పాటు రెక్కలు ముక్కలు చేసుకుని పార్టీని అధికారంలోకి తెస్తే.. తమకు మిగిలింది ఏదీ లేదని వీరంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. ఆ మాటకొస్తే ఫ్యాను రెక్కలు ముక్కలయ్యాయి.. మీ కంటికి కనిపించడం లేదా అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారట. ఇన్నాళ్ల పాటు జగన్ని నమ్ముకున్నందుకు తాము నట్టేట మునిగామనీ అంటున్నారట. ఆ పార్టీలాగే తమ జీవితాలు కూడా అలాగే ఛిన్నాభిన్నమై పోయిందనీ వీరంతా గుర్రుగా ఉన్నారట. దీంతో టీడీపీ, జనసేనకు జై కొడుతున్నారట.మరీ ముఖ్యంగా పార్వతీపురం, బొబ్బిలి మున్సిపాల్టీల్లో అయితే అవిశ్వాసానికి సైతం సిద్ధమయ్యారంటే ఫ్యాను పార్టీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చని అంటున్నారు. బొబ్బిలి మున్సిపాల్టీలో ఇప్పటికే ఒక తిరుగుబాటు మొదలైందట. అవిశ్వాస తీర్మానం పెట్టడమే ఆలస్యమట.స్వయంగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఫోన్ చేసి బుజ్జగించినా కుదరదని తెగేసి చెబుతున్నారంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. గతంలో ఒక పార్టీ నుంచి మరొక పార్టీలో చేరాలంటే ఆయా ప్రాంతాల్లో పట్టున్న నాయకులతో రాయబారం నడిపించాలి. అదే ఇప్పుడు ఇందుకు రివర్స్‌లో ఉందట వ్యవహారం. ఎవరూ ఏమీ



అడక్కుండానే.. మేమే వచ్చేస్తున్నాం.. వద్దనకండి ప్లీజ్ అంటూ సైకిల్ బెల్ వారంతట వారే మోగిస్తున్నారట. చోటా మోటా నాయక గణం తమంత తాముగా వెళ్లి.. కూటమి పార్టీల కండువాలు కప్పేసుకుంటున్నారట.ఇక నెల్లిమర్ల నియోజకవర్గంలో అయితే వైసీపీని ఎప్పుడు ఖాళీ చేద్దామా? అన్నట్టుందట ఇక్కడి జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి జోరు. వారానికి కనీసం రెండు మూడు గ్రామాల వైసీపీ కార్యకర్తలను తమ గ్లాసు పార్టీలో చేర్పించందే నిద్రపోవడం లేదట ఎమ్మెల్యే మాధవి. భవిష్యత్తులో తమకు పదవులు వచ్చినా రాకపోయినా.. వైసీపీ అనేది ఉండకూడదు. ఎటు నుంచి ఎటు చూసినా జనసేన మాత్రమే కనిపించాలన్నంత కసితో పని చేస్తున్నారట ఈ మహిళా ఎమ్మెల్యే.అయితే జిల్లా కేంద్రంలో పరిస్థితి కాస్త భిన్నంగా ఉందంటున్నారు. కోరి వస్తామన్నా చేద్దాం- చూద్దాం అంటూ దాట వేస్తున్నారట ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు. వైసీపీలో అవినీతి మరక అంటని వారిని మాత్రమే తీసుకుంటున్నారట. ఇప్పటికే వైసీపీకి చెందిన కార్పొరేటర్లు వస్తామనీ.. కార్పొరేషన్ను టీడీపీ పరం చేస్తామని బంపరాఫర్లు ప్రకటిస్తున్నా.. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు వద్దంటే వద్దంటున్నారట. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎవరికి అధికారం ఇస్తే.. వారే పరిపాలించాలని హితబోధ చేస్తున్నారట. అందులోనూ ఎవరిని పడితే వారిని పార్టీలోకి తీసుకుంటే నష్టం తమకేనని.. వారిస్తున్నారట. దీంతో తండ్రి మాట జవదాటలేక మున్సిపల్ ఎన్నికలు వచ్చే వరకూ వేచి చూసే ధోరణి అవలంభిస్తున్నారటు ఎమ్మెల్యే.ఇక ఎస్ కోట, చీపురుపల్లి, సాలూరు, గజపతినగరం, కురుపాం నియోజకవర్గాలలో చేరికల పరంపర ఒక రేంజిలో కొనసాగుతోందట. రోజుకో నియోజకవర్గంలో భారీ స్థాయిలో చేరికలు కనిపిస్తున్నాయట. గ్రామాలకు గ్రామాలు సైకిల్ కి సై అంటున్నాయట. దీంతో వైసీపీ లీడర్లు బయటకు రావడానికే తటపటాయించాల్సి వస్తోందట. పార్టీ ఖాళీ అవుతుంటే ఇటు చూస్తూ ఊరుకోలేక, అటు అధినేతకు చెప్పుకోలేక అవస్థలు పడుతున్నారట. ఏది ఏమైనా.. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు వచ్చే నాటికి ఈ ప్రాంతాల్లో వైసీపీ దాదాపు ఖాళీ అయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయట.

## 7 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్

-మొదటిపేజీ తరువాయి

అని హాస్పిటల్స్ అసోసియేషన్ తెలిపింది. వైద్యసేవలు అందించలేని పరిస్థితి నెలకొందని మార్చి 7న నోటీసు పంపించాం. నోటీసు పంపించిన తర్వాత రూ.350 కోట్లు మాత్రమే ప్రభుత్వం చెల్లించింది. మేం ఎప్పుడు డబ్బులు అడిగినా పాత బకాయిలు చెల్లించామనే చెబుతున్నారు. కానీ ప్రభుత్వం చెల్లించే దానికంటే మేం ఎక్కువగానే సేవలు అందిస్తున్నాం. తొంభై శాతం ప్రజలకు ఎన్టీఆర్ వైద్య సేవ కింద 3300 ప్యాకేజీలకు సేవలు అందిస్తున్నాం. ప్రతీ నెలా బకాయిలు పేరుకుపోవడంతో ఆసుపత్రుల మనుగడే కష్టంగా మారింది. మాకు ఉన్న బకాయిల్లో రూ.1500 కోట్లు అత్యవసరంగా చెల్లించాలి. అలా చెల్లించలేని పక్షంలో మా సర్వీసులను మొదలు పెట్టే పరిస్థితి లేదు. కొత్త ఇన్సూరెన్స్ స్కీమ్‌కు వెళ్లేముందు ప్రభుత్వం మా బకాయిలన్నీ చెల్లించాలి" అని అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు.

## ఏపీలో ఏఐ అభివృద్ధికి గల అవకాశాలను అన్వేషించాలి

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏఐ అభివృద్ధికి కేంద్రంగా మార్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. "మీరు చెప్పింది అక్షరాలా నిజం! భారతదేశం తన ప్రయాణాన్ని ఇప్పుడే ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ ఏఐ ఆధారిత అభివృద్ధికి కేంద్రంగా మారడానికి సిద్ధంగా ఉంది. మీ తదుపరి భారత పర్యటనలో మిమ్మల్ని అమరావతికి ఆహ్వానించడం నాకు సంతోషంగా ఉంది. భవిష్యత్తును రూపొందించడంలో మా విజన్‌ను మీతో పంచుకుంటాను" అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రం ఏఐతో పాటు క్వాంటం టెక్నాలజీలో కూడా ముందంజలో ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక రంగంలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉందని, ఓపెన్ ఏఐతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉందని తెలిపారు.

## జగన్‌లో ఎంత మార్పో....

**విజయవాడ :** అధికారంలో ఉన్నప్పుడు జగన్ కార్యకర్తల్ని, స్థానిక నేతల్ని పెద్దగా పట్టించుకోలేదనే ఆరోపణ ఉంది. దానికి ఆయన ప్రవర్తనే ప్రత్యక్ష సాక్ష్యం. లోకల్ లీడర్స్‌తో పెద్దగా కలిసేవారు కాదు జగన్, ఆ మాటకొస్తే మంత్రులకు కూడా అపాయింట్ మెంట్లు దక్కేవి కావు, ఇక ఎమ్మెల్యేల సంగతి సరేసరి. జగన్ అపాయింట్ మెంట్ దొరకాలంటే ఎమ్మెల్యేలు రోజుల తరబడి తాడేపల్లి ప్యాలెస్ ముందు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు జగన్ అధికారం కోల్పోయాక పరిస్థితిలో మెల్ల మెల్లగా మార్పులొస్తున్నాయి. జగన్ కోటరీ ఒక్కొక్కరే దూరం జరిగారు. అధికారంలో ఉన్నప్పుడు గొంతు చించుకున్నవారు కూడా సైలెంట్ అయ్యారు. చివరకు మిగిలింది కార్యకర్తలు, స్థానిక నాయకులే. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీకి లాయల్ గా ఉన్నవారు వైసీపీ పరువు కాపాడారు. అందుకే వారికి రేపు తాడేపల్లిలో ప్రత్యేకంగా అపాయింట్ మెంట్ ఇచ్చారు జగన్.రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎంపీపీ, జడ్పీ ఉప ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభవాన్ని తప్పించుకుంది. గతంలో ఆయా సీట్లన్నీ వైసీపీకి చెందినవే. అయితే వివిధ కారణాలతో ఖాళీ అయిన స్థానాలకు ఉప ఎన్నికలు జరగగా, వైసీపీకి కాస్త అనుకూలంగా ఫలితాలొచ్చాయి. దీంతో జగన్ కి తత్వం బోధపడింది. తాను ఇన్నాళ్లూ దూరం పెట్టిన కార్యకర్తలు, స్థానిక నేతలే తనను వదిలిపెట్టలేదని అర్థమైంది. అధికారంలో ఉన్నప్పుడు తన చుట్టూ కోటరీగా తిరిగిన వాళ్లు, రాజ్యసభ స్థానాలు, ఎమ్మెల్సీలు తీసుకున్నవారు అడ్రస్ లేకుండా పోయారనే విషయం స్పష్టమైంది. దీంతో జగన్ లో మార్పు మొదలైంది. కార్యకర్తలకు హ్యాట్సాఫ్ అంటూ ఆమధ్య ట్వీట్ వేసిన ఆయన, తాజాగా స్థానిక నాయకులతో ప్రత్యేకంగా మీటింగ్ పెట్టారు. పార్టీ విజయానికి సహకరించిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలను స్వయంగా కలుస్తానని కబురు పంపించారు జగన్. వారందర్నీ తాడేపల్లికి పిలిపిస్తున్నారు.వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగే సమావేశానికి అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాలకు సంబంధించి 8 నియోజకవర్గాల్లోని వైసీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యులు హాజరవుతారు. వీరందరికీ జగన్ ప్రత్యేకంగా సమయం కేటాయిస్తారట. అందరితో మాట్లాడి, క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అడిగి తెలుసుకుంటారట.

ఈ మార్పు సరిపోదు జగనూ..

జగన్ లో మార్పు మొదలవడం మంచిదే, కానీ ఈ మార్పు సరిపోదు. అప్పట్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ ని పొరుగు రాష్ట్రం నేతలంటూ ఎగతాళి చేసిన జగన్.. అధికారం పోయాక తాను బెంగళూరులో ఎందుకు తలదాచుకుంటున్నారో చెప్పాల్సి ఉంది. కానీ జగన్ ఇప్పుడు అసలైన పొలిటికల్ టూరిస్ట్ లా మారిపోయారని సోషల్ మీడియాలో కౌంటర్లు పడుతున్నాయి. ఎప్పుడో ఎక్కడో రాష్ట్రంలో ఎవరైనా చనిపోతే మాత్రం పరామర్శలకు వస్తున్నారనే ఆరోపణ కూడా ఉంది. కానీ ఈసారి లోకల్ లీడర్స్ కోసం బెంగళూరు నుంచి జగన్ వస్తున్నారు. ఇది మెచ్చుకోవాల్సిన విషయమే. కానీ ఈ మార్పు సరిపోదు. అధికారంలో ఉన్నప్పుడు ఆయన కళ్లకు గంతలు కట్టి ఆడించింది కోటరీయేనని ఆ పార్టీ నేతలు కొందరు బలంగా నమ్ముతున్నారు. ఆ గంతలు ఆయన విప్పుకోవాలి. ప్రజల మధ్యకు వచ్చినప్పుడే ఏదైనా ఫలితం ఉంటుంది. అది కూడా కూటమి చేసే తప్పుల్ని బట్టే ప్రజలు జగన్ దగ్గరకు చేరతారనే విషయాన్ని మరింతగా అర్థం చేసుకోవాలి. పాలనలో కూటమి సక్సెస్ అయితే నాలుగేళ్ల తర్వాత కూడా ప్రజలకు జగన్ అవసరం ఉండదు.

## సోషల్ మీడియాలో ప్రచారానికి హద్దే లేదా

**రాజమండ్రి :** నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్టుంది ప్రస్తుత రాజకీయాలు. సోషల్ మీడియా జనరేషన్‌లో పాలిటిక్స్ మరింత దారుణంగా ఉంటున్నాయి. పాస్టర్ ప్రవీణ్ పగడాల డెత్ కేసులో ఎంత రచ్చ జరిగిందో అంతా చూస్తున్నారు. సీసీఫుటేజ్‌లో చిన్న అనుమానం కూడా లేదు. ప్రవీణ్ ఒంటిపై దాడి జరిగిన ఆనవాళ్లు కూడా లేవు. కత్తి పోట్లు, దెబ్బలు, విష ప్రయోగం.. గట్రా ఎలాంటి డౌట్ లేదు. కానీ, చంపేశారు.. చంపేశారు.. అంటూ సోషల్ మీడియాలో విష ప్రచారం చేశారు. సొసైటీలో మత చిచ్చు రగిల్చే ప్రయత్నం చేశారు కొందరు.ఈ తరహా ప్రచారం వెనుక ఓ పార్టీ ప్రోద్బలం ఉందనే ఆరోపణ ఉంది. ఆ పార్టీ అనుకూల వర్గీయుల నుంచే ఎక్కువగా రెచ్చగొట్టే పోస్టులు, కామెంట్లు వచ్చాయని పోలీసులు గుర్తించారు. వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకూ సిద్ధమవుతున్నారు.చనిపోయింది పాస్టర్ కాబట్టి.. ఎలా చనిపోయారో తెలీటం లేదు కాబట్టి.. చంపేశారు అంటే సరిపోతుందా? సున్నితమైన అంశం కావడం తమకు కలిసి వస్తుందని అనుకుంటున్నారా? కూటమి ప్రభుత్వాన్ని అబాసుపాలు చేసేందుకు ఇంతలా రెచ్చగొట్టాలా? మతం రంగు పులిమేసి.. జనాల్లో విద్వేషాన్ని రగిలిచ్చి ఏం చేయాలనుకున్నారు? ఆ వేడిలో రాజకీయ పబ్బం గడుపుకునే వ్యూహం పన్నారా? మరీ, ఇంతటి ప్రమాదకరమైన క్రీడ ఆడటం కరెక్టేనా?హైదరాబాద్ నుంచి కొవ్వూరు వరకు.. దారి పొడవునా గంటల తరబడి సీసీకెమెరా ఫుటేజ్ దొరికింది కాబట్టి సరిపోయింది. లేదంటే పోలీసులు చెప్పిన విషయాల్ని అంత ఈజీగా ఎవరైనా నమ్మేవాళ్లా? పాస్టర్ ప్రవీణ్ పగడాల విజయవాడ చేరుకోవడం.. అక్కడ పార్కులో సేద తీరడం.. అప్పటికే ఆయన బుల్లెట్ బండి హెడ్‌లైట్ పగిలిపోయి ఉండటం.. చాలా నీరసించి ఉండటం.. ఆ తర్వాత దారి మధ్యలో లిక్కర్ కొనడం.. ఇలా మినిట్ టు మినిట్ కంప్లీట్ సీసీఫుటేజ్ బయటపెట్టారు ఏపీ పోలీసులు. అవన్నీ చూశాక కానీ.. ప్రవీణ్‌ది హత్య కాకపోవచ్చు.. యాక్సిడెంటో, అస్వస్థత వల్లో చనిపోయి ఉండొచ్చు అని ప్రజలు ఇప్పుడిప్పుడే ఓ అంచనాకు వస్తున్నారు. ఒకవేళ ఆ సీసీకెమెరా దృశ్యాలు లభించి ఉండకపోయి ఉంటే..? ప్రవీణ్‌ను చంపేశారని ప్రజలకు ఫిక్స్ చేసేవారే కదా? సోషల్ మీడియా రచ్చ ఇప్పట్లో ఆగి ఉండేదా? క్రిష్టియన్లకు మిగతా వర్గాలకు మధ్య చిచ్చు పెడితే.. రాష్ట్రం మతాల వారిగా విడిపోతే.. అది అందరికీ నష్టమే కానీ ఎవరికీ లాభం కాదు. చివరికి ఆ పార్టీకి కూడా. అందరికీ అన్ని వర్గాల మద్దతు కావాల్సిందేగా. ఇంత చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యారు?ఇప్పుడే కాదు గతంలోనూ ఇలాంటి డైవర్ట్ పాలిటిక్స్ చూశాం. వివేకానందరెడ్డిని గొడ్డలితో అతి దారుణంగా తల నరికి చంపారు. ఆయన డెడ్‌బాడీ రక్తపు మడుగులో పడి ఉంది. ఆ స్పాట్ చూస్తే చిన్నపిల్లాడైనా చెప్పేస్తాడు అది హత్య అని. కానీ, గుండెపోటు అని ప్రకటించి చావు తెలివితేటలు చూపించారు కొందరు. నిజం బయటకు రాకుండా సమాధి చేయలేక పోయారు. ఆ కేసుతో సంబంధం ఉన్న వాళ్లంతా ఇటీవల వరుసగా చనిపోతుండటం.. హత్యా రాజకీయాలు ఇంకా ఆపలేదనే అనుమానాన్ని బలపరుస్తోంది. వివేక కేసులో హత్యను గుండెపోటుగా చిత్రీకరిస్తే.. పాస్టర్ ప్రవీణ్ పగడాల లాంటి సెన్సిటివ్ కేసులో మర్డర్ ముసుగు వేసే ప్రయత్నం పక్కా ప్లాన్డ్‌గా జరిగిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/15905
జాతీయ తెలుగు దినపత్రిక





విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేని ప్రమాదకమైన మందులు అమ్ముతున్న వైనం

**చింతలపూడి స్వర్ణ సాగరం**

చింతలపూడి,లింగపాలెం మండలాల్లో మెడికల్ షాపుల్లో మాయాజాలం నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేని ప్రమాదకరమైన మందులను అమ్ముతున్న వైనంమందుల షాపుల్లోనే డాక్టర్ అవతారమెత్తి హై లెవెల్ వైద్యం కూడా చేస్తున్నారుకనీసం ఫార్మసిస్ట్ లేకుండా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మందులు అమ్ముతున్న వైనంపట్టించుకునే వారు ఎవరుజనరిక్ మందులను బ్రాండెడ్ మందులుగా ఎమ్మార్పీ ధరలకు మించి ప్రమాదకరమైన మందులు అమ్ముతున్నారని సమాచారంమెడికల్ షాపులపై తుతూ మంత్రంగా దాడులు చేసి మమ అనిపిస్తూ మండలానికో కలెక్షన్ ఏజెంట్ ద్వారా నెలవారీ మామూళ్ల అధికారులకు ఇస్తున్నాం మాకేంటి ఏదైనా అయితే వాళ్లే కాపాడుతారు అని మాట్లాడుతున్న కొంతమంది మెడికల్ షాప్ యాజమాన్యాలు నిర్లక్ష్యంగా మాట్లాడుతున్న వైనం ప్రభుత్వం మార్గదర్శకాలను తుంగలోకి తొక్కి అడ్డదారిలో తమ ఇష్టానుసారంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారుమెడికల్ షాపులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారు అని తెలిసిన ఏ ఒక్క అధికారి కూడా వాళ్లపై ఏ చర్యలు తీసుకోరు ఎందుకని అని ప్రజలు వాపోతున్నారు

# బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి

**జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న**

**స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్.03**

బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు. గురువారం మరిపెడ మండలం లోని చౌలా తండా , తల్లూకల్ తదితర గ్రామాలలో సాగులో వున్న ఆయిల్ పామ్,మామిడి, జామ, నిమ్మ, పనస, సపోట, కూరగాయలు, పూలు తదితర ఉద్యాన పంటల సాగు ను పరిశీలించి పలు మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా అధికారి రైతులతో మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు, పూలు తదితర పంటలు సాగు చేయాలని అన్నారు. అట్టి వివరాలను తెలిపే కరపత్రంను విడుదల చేశారు. వరి నుండి మార్కెట్ డిమాండ్ పంటలు వేయాలని ఒక టన్ను ఆయిల్ పామ్ గెలల ధర ఇరవై ఒక్క వేలు (21000/- )గా ఉందన్నారు.వేసవి లో షేడ్ నెట్ల ల లో కూరగాయల సాగు, పూల సాగు వలన ఆదాయం పొందవచ్చని, సేంద్రియ పద్ధతులు పాటించాలని అన్నారు. మామిడి, జామ లో ఫ్రూట్ బాగింగ్, ఆయిల్ పామ్ తోటలో నల్ల కొమ్ము పురుగు నివారణ, వేసవి లో పంట ల సాగు లో పలు మెళకువలను పాటించాలని అన్నారు. ఈ సందర్శన లో రైతులు నరహరి, నగేష్, బాలజీ, ఆయిల్ ఫెడ్ అధికారి అఖిల్, బిందు సేద్య అధికారి ఎల్లయ్యా తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రతలపై కేసు నమోదు

**ఐరాల ఎస్ఐ నరసింహులు**

**ఐరాల ఏప్రిల్ 3 స్వర్ణసాగరం**



ఐరాల మండల పరిధిలోని గుండ్లపల్లి వద్ద గంజాయి విక్రతలపై కేసు నమోదు ఐరాల ఎస్సై నర్సింహులు. గురువారం ఎస్సై నరసింహులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ నాకు రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు ఐరాల మండల పరిధిలోని చిత్తూరు కర్నూలు ప్రధాన రహదారిలో గుండ్లపల్లి బస్ స్టాప్ వద్ద ఎవరో గంజాయి అమ్ముతున్నారని సమాచారం మేరకు నేను నా సిబ్బంది వెనువెంటనే అక్కడికి వెళ్ళగా మమ్మల్ని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా నేను నా సిబ్బంది సాయంతో వారిని చుట్టుముట్టి వారి వివరాలను అడుగుగా గుండ్లపల్లి ఎస్టీ కాలనీకి చెందిన ఆర్ మంగమ్మ, మైథిలి, ఎం.రామకృష్ణ తెలిపినట్టు తెలియజేశారు, అదుపులోకి తీసుకొని ఐరాల మండలం తాసిల్దార్, పంచాయతీ దారుల సమక్షంలో మహా జరునామా తయారించి, వారి వద్ద నుండి 1050 గ్రాములు (ఒక కేజీ 50 గ్రాములు) స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసి చిత్తూరు కోర్టులో హాజరు పరిచి వారి ఆదేశాలతో రిమాండ్ నిమిత్తం చిత్తూరు సబ్ జైలుకు తరలించడం జరిగిందని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నర్సింహులు తెలియజేశారు,

## స్వామివారిని దర్శించుకున్న ఐ.ఆర్.ఎస్ అధికారులు చైతన్య కృష్ణ, హర్షిత

**కాణిపాకం ఏప్రిల్ 3 స్వర్ణ సాగరం**



గణనాధుని సేవలో ఇద్దరు ఐ.ఆర్.ఎస్. అధికారులు చైతన్య కృష్ణ, హర్షిత. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఇద్దరు ఐ.ఆర్.ఎస్ అధికారులు చైతన్య కృష్ణ , మరియు హర్షిత , దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## ఐరాల విస్తరణ అధికారిగా శ్యామల నియామకం





**కాణిపాకం పంచాయతీ ఇన్చార్జి సెక్రటరీగా ప్రమీల**

**ఐరాల ఏప్రిల్ 3 స్వర్ణ సాగరం**

ఐరాల మండలం విస్తరణ అధికారిగా శ్యామల నియామకం, కాణిపాకం పంచాయతీ ఇంచార్జి సెక్రెటరీగా ప్రమీల. ఐరాల మండలం విస్తరణ అధికారిగా నియమితులైన శ్యామల పదవీ బాధ్యతలు విస్తరణ అధికారిగా చేపట్టారు, ఐరాల మండలం కాణిపాకం పంచాయితీ ఇన్చార్జి సెక్రెటరీగా శ్యామల 10వ బాధ్యతలు స్వీకరించారు, గురువారం నుండి బాధ్యతలు స్వీకరించినట్లు ఇన్చార్జి సెక్రెటరీ ప్రమీల తెలియజేశారు.

## కార్యకర్తలకు నిత్యం అండగా నిలుస్తా



**కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్**

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్**

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలు ప్రకాశం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కనిగిరి నియోజకవర్గం వైసీపీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మద్రి రాజు సతీమణి గురించి విషయం తెలిసిన వెంటనే ఫోన్లో పరామర్శించి ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకొని అన్ని విధాలుగా మీకు అండగా ఉంటానని మద్రి రాజుకు ఆర్థికంగా భరోసా కల్పించి ఆమె త్వరగా కోలుకోవాలన దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించరు.ఈ సందర్భంగా మద్రి రాజు మాట్లాడుతూ అన్ని వేళల, అన్ని విధాలుగా నాకు అండగా నిలుస్తున్న మా ప్రియతమ నేత దద్దాల నారాయణ అన్నకు కృతజ్ఞతలు తెలుపుతూ,అన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని, అన్న గెలుపు కోసం నా శక్తికి మించి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని అన్నారు.

# ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేయాలి

**ఎన్ఎంయు యూనిటీ అసోసియేషన్**

**స్వర్ణ సాగరం సత్యవేడు**

తిరుపతి జిల్లా సత్యవేడులో ఆర్టీసీ శాఖలోని అన్ని కేటగిరీలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ డిపో సెక్రటరీ వి.బాబు కోరారు.తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర ఎన్ఎంయు యూనిటీ అసోసియేషన్ పిలుపుమేరకు రెండు రోజులపాటు ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ?ఇందులో భాగంగా రెండో రోజు గురువారం ఉదయం స్థానిక డిపో ప్రవేశ ద్వారం వద్ద పలువురు ఎన్ఎంయు యూనిటీ అసోసియేషన్ సభ్యులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వి బాబు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో టికెట్ తీసుకునే బాధ్యత ప్రయాణికుడే వహించేటట్టు చట్టం తీసుకురావాలన్నారు .సంస్థలో ఉద్యోగులకు పని భారం తగ్గించాలని ఆయన కోరారు. ఆరోగ్యమే రక్షించే బాధ్యత కూడా డిపార్ట్మెంటే తీసుకొని మరణాలను తగ్గించాలన్నారు.గ్యారేజ్ నందు సరిపడా సిబ్బంది,విడిభాగాలు,టూల్స్ ఇవ్వాలన్నారు. పనిచేస్తున్న ఉద్యోగులందరికీ డిజిటల్ గుర్తింపు కార్డులను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 2019 జనవరి సర్కులర్ను వెంటనే అమలు చేయాలని కోరారు.ప్రతి ఉద్యోగి రిటైర్మెంట్ లోపు ఒకటైన ప్రమోషన్ ఇవ్వాలన్నారు.పెండింగ్లో పడ్డ నాలుగు సంవత్సరాల లీవ్ ఎన్కాస్మెంట్ను ఇవ్వాలన్నారు. అత్యధిక పెన్షన్ ఆములలో ఉన్న ఇబ్బందులను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం చెంచలయ్య,డిపో అధ్యక్ష పి.పి సారధి,గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ శేఖర్,కుప్పయ్య,సిసిఎస్ డెలిగేట్ జి సురేష్,కేసీఆర్ నాయకులు,డిపో నాయకులు, గ్యారేజ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గుండెపంగు రమేష్ ని సన్మానించిన కోదాడ కళాకారులు



**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 03**

మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సోషల్ వర్కర్ గా జాతీయ ప్రతిభ పురస్కారం – బంగారు నంది అవార్డు అందుకున్న సందర్భంగా గుండెపంగు రమేష్ ని సన్మానించిన కోదాడ కళాకారులు.అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కోదాడలోనే గాక ఇతర ప్రాంతాల్లో ఎన్నో సామాజిక సంక్షేమ కార్యక్రమాలు రక్తదాన, నేత్రదాన,ఎయిడ్స్ పై అవగాహన సదస్సులు స్వచ్ఛందంగా చేపడుతూ,అందరి మన్ననలు పొందుతూ ఉత్తమ సోషల్ వర్కర్ గా జాతీయ ప్రతిభ పురస్కారం–బంగారు నంది అవార్డును అందుకోవటం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్ సి,ఎస్ టి,బి సి,మైనారిటీ అధ్యక్షులు పంది తిరుపతయ్య,గంధం రంగయ్య,కత్తి సైదులు,తిరూప్ ఏర్పుల,మచ్చ ఉపేందర్,మీసాల నాని,ఏర్పుల సందీప్,రజిని,ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు విషం ఇచ్చిన తల్లి రిమాండ్

**స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 03**

డోర్నకల్ మండల పరిధిలోని జోగ్య తండా గ్రామంలో ఫిబ్రవరి 05 2025 న ఉదయం 7:00 గంటలకు వాంకుడోత్ ఉష w/o వెంకటేష్ (లేట్) అను ఆమె అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నారని తన ఇద్దరు పిల్లల కు గడ్డి మందును తంసప్ లో కలిపి ఇవ్వగా, ఆ పిల్లలు అట్టి తంసప్ కలిపిన గడ్డి మందు తాగి అస్వస్థతకు గురి అయ్యి హైదరాబాదులోని నీలోఫర్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించినారు. కొడుకు వరుణ్ తేజ్ కోలుకోగా, చికిత్స పొందుతూ తన కుమార్తె అయిన నిత్యశ్రీ చనిపోయింది. ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి గురువారం తల్లి ఉష ను రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపడమైనదని డోర్నకల్ సీఐ బి. రాజేష్ ఓ ప్రకటనలో తెలిపారు

## రోడ్డుపై స్వరవిహారం చేస్తున్న పందులు పట్టించుకోని సంబంధిత అధికారులు



**దేవరపల్లి స్వర్ణ సాగరం**

దేవరపల్లి మండలం రామన్నపాలెం దగ్గరలో ఉన్న కరుటూరి ఫంక్షన్ హాల్ ఎదురుగా రోడ్డు ప్రక్కన డంపింగ్ యార్డ్ గా ఉపయోగిస్తున్నారు అని పంచాయతీ వారు చెత్తని తీసుకొచ్చి పడేయడం వల్ల పందులు వస్తున్నాయని దీనివల్ల రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయని పందులు ద్విచక్ర వాహనాల్లో అడ్డు పడుతున్నాయని దానివల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయని భయ్యానికి గురవుతున్న ప్రయాణికులు పంచాయతీ వారికి తెలియజేసిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు గతంలో ఈ సేవ ఆశా కిరణ్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తుండగా గుంపులుగా పందులు రోడ్డుపై రావడంతో ద్విచక్ర వాహనం పందిని ఢీకొట్టడంతో మరణించారని జనసేన గ్రామ అధ్యక్షులు ఉప్పల అయ్యప్ప వాపోయారు దీనిపై సంబంధిత అధికారులు స్పందించాలని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## దొంగతనం కేసులో ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు

**స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 03**

నర్సింహులపేట మండలం పడమటిగుడెం చారి తండాలో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై సురేష్ చెప్పారు.చారి తండాకు చెందిన జాటోత్ సురేష్ ,సునీత భార్యాభర్తలు వారి మధ్య కుటుంబ తగాదాలు జరగడంతో ఈ భార్య సునీత పుట్టింటికి వెళ్ళింది.ఈ క్రమంలో భర్త సురేష్ భార్య ఒంటిపై ఉన్న పుస్తెలతాడు మరియు చైన్ తీసుకుని ఇంట్లో బీరువాలో పెట్టాడు. ఈనెల 1న భార్యను తీసుకురావడానికి అత్తగారింటికి వెళ్ళాడు. భార్య తన పుస్తెలతాడు, చైన్ తీసుకువస్తానే వస్తానని చెప్పడంతో తండాకు వచ్చి ఇంట్లోని బీరువాలో చూడగా బంగారు ఆభరణాలు కనపడలేదు .దీంతో కంగుతిన్న సునీత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఇంటి పక్కన గల జాటోత్ ప్రవీణ్ ,జాటోత్ నవీన్ లను విచారించగా తామే దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. దీంతో ఇద్దరిపై దొంగతనం కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ఆశయం



## కుట్టు మిషన్ల పంపిణీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

వెంకటాచలం స్వర్ణ సాగరం ఏప్రిల్ 3

ప్రజా క్షేమమే కూటమి ప్రభుత్వ ఆశయమని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం వెంకటాచలం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. మండలంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా గిరిజన కుటుంబాలకు చెందిన చేపలు పట్టే మత్స్యకారులకు ట్రై సైకిల్స్ వలలు పంపిణీ చేశారు. అదేవిధంగా కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసిన గిరిజన మహిళలకు కుట్టు మిషన్ లు అందజేశారు.బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర రైతు నాయకులు రాధాకృష్ణమనాయుడు టిడిపి నేతలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు రూ 10,000



## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వితరణ

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 3

మండలంలోని గుడికి పాలెం ప్రజల భద్రత కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటులో భాగంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధినేత దొడ్ల మల్లికార్జున్ వితరణ ద్వారా ఇందుకూరుపేట ఎస్సై నాగార్జున ద్వారా సిసి కెమెరాలు అమర్చారు. గతంలో తమ సంస్థ ద్వారా గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పిన వాగ్దానాన్ని ప్రస్తుతం నెరవేర్చినట్లు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మల్లికార్జున్ తెలిపారు

# కనిగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని ఎస్పీ దామోదర్ కు మున్సిపల్ చైర్మన్ వినతి

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 03



కనిగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ను గురువారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీని మున్సిపల్ చైర్మన్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కనిగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలపై ఎస్పీకి మున్సిపల్ చైర్మన్ వినతిపత్రం అందజేశారు. పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలు ఎక్కువవుతున్నాయని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అదనపు సిబ్బందిని నియమించాలని ఎస్పీకి మున్సిపల్ చైర్మన్ వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో షేక్ సుమైయిర్ పాల్గొన్నారు.

# కొణిదెల నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన శుభ సందర్భంగా కాణిపాకం లో మొక్కు తీర్చుకున్న ఏపీ శివయ్య

కాణిపాకం ,ఏప్రిల్ 3 స్వర్ణసాగరం



కాణిపాకం జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపి శివయ్య నాగబాబు ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంలో కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. గురువారంఈ సందర్భంగా ఏపీ శివయ్య మాట్లాడుతూ నాగబాబు కి చిత్తూరు జిల్లా కమిటీ, మండల కమిటీలు, జనసేన సైనికులు,వీర మహిళల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఈ రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం నాగబాబు శాసనమండలిలో పాల్గొని తనదైన ముద్ర వేస్తారని ఆశాభవం వ్యక్తపరిచారు. శివయ్య కుటుంబ సభ్యులు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం అందుకుని స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు.

# కనిగిరి సబ్ డివిజన్లోని కనిగిరి సర్కిల్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

## శాంతి భద్రతలు పరిరక్షణ మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా ఎస్పీ దామోదర్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 03

నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా ఉండి ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. గురువారం సాధారణ తనిఖీల్లో భాగంగా కనిగిరి సర్కిల్ కార్యాలయం హనుమంతుడు పాడు పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ సందర్శించారు పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారమ అయ్యేలా చూడాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అలసత్వం లేకుండా నిర్వహించ ాలన్నారు. ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు ఎవరైనా శాంతి భద్రతలకు ఘాతం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర కనిగిరి సీఐ ఖాజావలి కనిగిరి ఎస్సై శ్రీరామ్ హనుమంతుని



పాడు మాధవ్ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

# శ్రీసిటీని సందర్శించిన రష్యన్ ఫెడరేషన్ కాన్సుల్ జనరల్

## - పెట్టుబడి అవకాశాల పరిశీలన

స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం శ్రీసిటీలో చెన్నైలోని రష్యన్ ఫెడరేషన్ కాన్సుల్ జనరల్ వాలెరీ ఖోడ్జేవ్ గురువారం శ్రీసిటీని సందర్శించారు. కాన్సుల్ జనరల్, ఆయనతో పాటు విచ్చేసిన అధికారుల బృందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. ఇండో-రష్యన్ వాణిజ్య సంబంధాలు మరింత బలపడేందుకు, వ్యాపార సహకారాన్ని పెంపొందించడంలో ఈ పర్యటన అత్యంత కీలకమైనదిగా రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పటికే రష్యన్ సంస్థ కుయిబిషెవ్ అజోట్ పరిశ్రమ ఇక్కడ ఏర్పాటైనట్లు గుర్తుచేసిన ఆయన, ఈ సందర్శన ఫలితంగా మరిన్ని రష్యన్ పరిశ్రమలు భారత మార్కెట్‌కు తమ ప్రధాన స్థావరంగా శ్రీసిటీని ఎంచుకుంటాయన్న విశ్వాసం వ్యక్తం చేశారు .శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్, ప్రెజెంటేషన్ ద్వారా శ్రీసిటీ మౌళిక సదుపాయాలు, వ్యాపారానుకూల వాతావరణం, వేగవంతమైన అభివృద్ధి





గురించి కాన్సుల్ జనరల్ కు వివరించారు. అలాగే వివిధ రంగాలలో పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక ప్రయోజనాలు, శ్రీసిటీలో పరిశ్రమలు ఏర్పాటు వలన కలిగే ఇతర ప్రయోజనాలను ఆయన హైలైట్ చేశారు.శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన వాలెరీ ఖోడ్జేవ్, ఒక ప్రధాన వ్యాపార గమ్యస్థానంగా దాని సామర్థ్యాన్ని ప్రశంసించారు. శ్రీసిటీకి ఉన్న బహుళ ప్రయోజనాల దృష్ట్యా, విభిన్న తయారీ రంగాలకు చెందిన మరిన్ని రష్యన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడి అవకాశాలను అన్వేషించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.చర్చల సందర్భంగా శ్రీసిటీ గురించిన వివిధ అంశాలపై ఆరా తీసిన రష్యన్ అధికారులు, శ్రీసిటీ ఏర్పాటు, ప్రభుత్వం అందించే వ్యాపార ప్రోత్సాహకాలు, ట్యాక్స్ మినహాయింపులు, కస్టమ్స్ విధానాలపై ప్రశ్నల ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పర్యటనలో భాగంగా కాన్సుల్ జనరల్ శ్రీసిటీ పరిసరాలతో పాటు కుయిబిషెవ్ అజోట్ పరిశ్రమను సందర్శించారు. మరియు సిద్ధార్థ లాజిస్టిక్స్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ నిశ్చల్ పాధ్యాతో చర్చలు జరిపారు.

# చదువుతోపాటు సాహితీ కళలపై అవగాహన కల్పించాలి



నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 3

చదువుతోపాటు సాహిత్యం సంగీతం ఇతర కళలపై ఆసక్తి పెంచేలా తల్లిదండ్రులు తమ పిల్లలను తీర్చిదిద్దాలని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం డైరెక్టర్ మాడభూషి సంపత్ కుమార్ అన్నారు. గురువారం చిన్నారి ద్రవకుమార్ రాజుకు జరిగిన సత్కార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆశిస్తారని అది వారి బాధ్యత అని అన్నారు. చదువుతోపాటు సంగీతం ఇతర కళల్లో కూడా చిన్నారులను తీర్చిదిద్దవలసిన అవసరం ఉందన్నారు. సెయింట్ జోసెఫ్ పాఠశాల యూకేజీ చదువుతున్న ధ్రువ కుమార్ రాజ్ భగవద్గీత శ్లోకాలు త్యాగయ్య కీర్తనలు మా తెలుగు తల్లికి మల్లెపూల దండ అని పాడి అందరి అభినందనలు అందుకున్నాడు. ఈ సందర్భంగా ధ్రువ కుమార్ రాజును ఘనంగా సత్కరించారు .

# ఎదురెదురుగా ఢీకొన్న రెండు లారీలు డ్రైవర్లకు తీవ్ర గాయాలు



గుడిపాల స్వర్ణ సాగరం ఎప్రీల్ 3

గుడిపాల మండలంలోని చిత్తూరు చెన్నై జాతీయ రహదారి చీలపల్లి సిఎంసి ఆస్పత్రి సమీపంలో గురువారం ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది ఎస్సై రామ్మోహన్ కథనం మేంకు చెన్నై నుండి చిత్తూరు వైపుగా వెళుతున్న కంటైనర్ను చిత్తూరు నుండి చెన్నై వైపు వెళ్తున్న కంటైనర్ లారీ డ్రైవర్ మరియప్పన్ అతివేగం మరియు నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి మండలంలోని చిలపల్లి సీఎం ఆస్పత్రి వద్ద చెన్నై నుండి చిత్తూరు వైపు వస్తున్న లారీ కంటైనర్ను ఎదురుగా ఢీకొనడంతో రెండు లారీలు పూర్తిగా నుజు నుజ్జు కావడంతోపాటు డ్రైవర్ కాళీశ్వరన్(35) కు తీవ్ర గాయాలు కాగా అదేవిధంగా నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి ప్రమాదానికి కారణమైన మరియప్పన్ కూడా తీవ్ర గాయాలు కావడంతో చిలపల్లి సిఎంసి ఆసుపత్రి నందు చికిత్స నిమిత్తం చేర్పించడం జరిగిందని ఆయన తెలిపారుప్రమాద ఘటనపై చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆరా తీశారు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు కుమారస్వామి మోహన్ లను సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు అందించేలా చర్యలు చేపట్టారు

# మంచినీటి ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ -కార్యక్రమం



కొయ్యలగూడెం ఏప్రిల్ 3 (స్వర్ణ సాగరం) :

కొయ్యలగూడెం మండలంలో 60 వేల లీటర్ల మంచినీటి ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, విచ్చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీను,బిజెపి పోలవరం నియోజకవర్గం కన్వీనర్ నిర్మల కిషోర్ , చొడిపిండి సుబ్రహ్మణ్యం,జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ తోట రవి,టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీను,మండల బిజెపి ప్రెసిడెంట్ గొలిశెట్టి , టిడిపి మండల ప్రెసిడెంట్ పారేపల్లి నరేష్ , జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు అల్లం సత్తిరాజు, సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి, ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ, ఏఈ, పి ఆర్ డిపార్ట్మెంట్ డిఇ,ఏఈ, పంచాయతీరాజ్ ఎంపీడీవో, సెక్రెటరీ, పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్ ఐ, ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, నీటి సరఫరా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# అరగొండలో ఆకట్టుకున్న స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమాలు

స్వర్ణసాగరం తవనంపల్లె ఏప్రిల్-3



మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆయన అరగొండలో గురువారం స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో భాగంగా అంటు వ్యాధుల గురించి అవగాహన కల్పించేందుకు నిర్వహించిన కళాజాత ఎంతో ఆకట్టుకుంది. మండల ఈవోపిఆర్డి రాజేంద్రరాజు, స్థానిక గ్రామ కార్యదర్శి మురుగేషన్ ఆధ్వర్యంలో కళాకారులు అరగొండ కొత్త బస్టాండ్ లో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి చెత్త సేకరణ, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయుట, దోమలను నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రదర్శనలిచ్చారు. గ్రామంలో ఎక్కడబడితే అక్కడ వీధుల్లో చెత్తను పడవేయకుండా బండి వచ్చినప్పుడు వారికి అందజేయాలని, అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త తీసుకోవాలని, వారు కళాజాత కార్యక్రమం ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది అరగొండ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తమ సోషల్ వర్కర్ గా జాతీయ ప్రతిభ పురస్కారం అవార్డు అందుకున్న రమేష్



రమేష్ ని సన్మానించిన కోదాడ కళాకారులు

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 03**

మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సోషల్ వర్కర్ గా జాతీయ ప్రతిభ పురస్కారం – బంగారు నంది అవార్డు అందుకున్న సందర్భంగా గుండెపంగు రమేష్ ని సన్మానించిన కోదాడ కళాకారులు.అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కోదాడలోనే గాక ఇతర ప్రాంతాల్లో ఎన్నో సామాజిక సంక్షేమ కార్యక్రమాలు రక్తదాన, నేత్రదాన,ఎయిడ్స్ పై అవగాహన సదస్సులు స్వచ్ఛందంగా చేపడుతూ,అందరి మన్ననలు పొందుతూ ఉత్తమ సోషల్ వర్కర్ గా జాతీయ ప్రతిభ పురస్కారం–బంగారు నంది అవార్డును అందుకోవటం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్ సి,ఎస్ టి,బి సి,మైనారిటీ అధ్యక్షులు పంది తిరుపతయ్య,గంధం రంగయ్య,కత్తి సైదులు,తిరూప్ ఏర్పుల,మచ్చ ఉపేందర్,మీసాల నాని,ఏర్పుల సందీప్,రజిని,ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

# తేలికపాటి వర్షాలతో కనిగిరి కంపు కంపు



**కనిగిరి స్వర్ణసాగరం ఏప్రిల్ 03**

కనిగిరి పట్టణంలో తేలికపాటి వర్షాలు పడడంతో కనిగిరి పట్టణం ఒక్కసారిగా కంపు కంపు దుర్వాసన వెదజలింది. గురువారం సాయంత్రం తేలిక పాటి వర్షాలు పడడంతో సైడ్ కాలువలో ఉన్నటువంటి నీరు రోడ్డు ల మీదికి రావడంతో దుర్వాసన వెదజల్లటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. దుర్వాసన రావడం వల్ల పట్టణంలో డెంగ్యూ మలేరియా విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు.విష జ్వరాలైన డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు వచ్చినట్లయితే ఆరోగ్య సిబ్బంది పట్టించుకునే నాధుడే లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఆరోగ్య సిబ్బంది ఆరోగ్యంపై పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

# నూతన భవన నిర్మాణంకు భూమి పూజ



**నాగలాపురం –స్వర్ణ సాగరం,ఏప్రిల్ 03:**

తులువ వేళాల మొదలియార్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గురువారం నాగలాపురం బైపాసులోని ఉదయ్ ఫ్యామిలీ డాబా పక్కన ఉన్న స్థలంలో నాగలాపురం గ్రామ ప్రజలు కర్మక్రియలు చేసుకొనుటకు, సౌకర్యాల నిమిత్తం భవన నిర్మాణం కొరకు భూమి పూజ ప్రారంభించారు.ఈ భవనమును నాగలాపురం పార్వతమ్మ, కంధస్వామి మొదలియార్ జ్ఞాపకార్థంకా ప్రారంభించునట్లు మొదలియార్ సంఘ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొదలియార్ సంఘధ్యక్షులు కన్నియప్పన్ మొదలియార్,మోహన్ మొదలియార్,వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు అపరంజి రాజు,మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదురై సుధా, ఎంపీపీ సింధు శ్యామ్,వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్ కుమార్ రెడ్డి,వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు కులశేఖర్ రెడ్డి,జగదీష్ రెడ్డి,డాక్టర్ దామోదరం, గజేంద్రన్,నాయకులు,ప్రజా ప్రతినిధులు,సంఘ పెద్దలు,గ్రామ పెద్దలు,పాల్గొన్నారు.

# నాన్యమైన ఖర్జురం ప్యాకెట్లు అందించాలి

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 3**

నాణ్యమైన ఖర్జురం ప్యాకెట్లు అందించాలని బంగారుపాళ్యం ఐసీడి ఎస్ అధికారిని జయశ్రీ ఆదేశించారు గురువారం ఓ యూట్యూబ్ ఛానల్ లో గుండ్లకట్టమించి గ్రామం లోని అంగన్వాడీ సెంటర్ నందు గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసిన ఖర్జురం ప్యాకెట్టు నందు పురుగులు బుజు వున్నాయన్న వార్తపై స్పందించిన సిడిపిఓ ఖర్జురం ప్యాకెట్ల పంపిణీ చేసే వారిని పిలిపించి నాణ్యత లేని ఖర్జురం ప్యాకెట్లు పంపిణీ చేయరాదని హెచ్చరించారు అలాగే అంగన్వాడీ సెంటర్లందు గల నాణ్యతలేని ప్యాకెట్లను పంపిణీ దారునికి అందించి నాణ్యమైన ఖర్జురం ప్యాకెట్లు ను తీసుకోవాలని సూచించారు అలాగే గర్భవతులకు నాణ్యత లేని ఖర్జురం ప్యాకెట్లు ఉంటే వారి వారి అంగన్వాడీ కేంద్రాలలో తిరిగి ఇవ్వాలని సూచించారు

# మౌలిక వసతుల కల్పన పట్ల అధికారులు పాలకులు నిర్లక్ష్యం విడనాడాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి**

**ఖాళీ బిందెలతో నిరసన ర్యాలీ-మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా**

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 03**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం విడనాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసికేశవరావు అధ్యక్షతన సిపిఎం శ్రేణులు, పట్టణ ప్రజలు, మహిళలు కాళీ బిందెలతో గురువారం పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి కొండారెడ్డి మాట్లాడుతూ నీటి సమస్యతో, ఇంటి స్థలాల సమస్య, మౌలిక వసతుల కొరతతో 20 వార్డులలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శివారు ప్రాంతాల్లో మరి ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని, టిట్కో గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని లబ్ధిదా రుల కు ఇవ్వాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి మాట నిలుపుకోవాలని కోరారు. సిపిఎం శ్రేణులు 20 వార్డులలో ప్రజా చైతన్య యాత్రను నిర్వహించి ప్రజల సమస్యలను సర్వే ద్వారా సేకరించడం జరిగిందని తెలిపారు. 20 వార్డుల నుంచి ప్రజలు తమ సమస్యలతో కూడిన అర్జీలను అధికారులకు ఇవ్వడం జరుగుతుందని వాటిని నిర్దిష్టమైన వ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా



కమిషనర్ డానియల్ జోసెఫ్ కు వినతి పత్రాలను అందజేశారు. తమ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని, మిగిలిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్కే బషీర, ప్రసన్న, నరేంద్ర, పిచ్చయ్య, ఏడుకొండలు, ఆదిలక్ష్మి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఫన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ వారి ఆదేశంతో నిరసన కార్యక్రమం**

**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 03**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సవరణ బిల్లును మూ జువాని ఓటుతో పార్లమెంటులో ఆమోదింప చేశారు. అందుకు నిరసనగా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రేణిగుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో రేణిగుంట రైల్వే పెన్షనర్ల అసోసియేషన్ కార్యాలయంలో సమావేశమయ్యి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ను మార్పు చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లు ను గురించి చర్చించిన అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశమై నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆ పై రేణిగుంట రైల్వే స్టేషన్ వద్ద ఉన్న కస్తూరి బాయి సమేత మహాత్మా గాంధీ విగ్రహం నందు సమావేశమై తమ న్యాయపరమైన డిమాండ్లను ఉద్దేశించి ప్రదర్శన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల విధివిధానాలను మార్చిన బిల్లును రద్దు చేయాలని, కొత్తవారికి పాత వారికి ఒకే పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలియజేస్తూ పట్టణంలో పురవీధులలో ఊరేగింపుగా నిరసన ర్యాలీ నిర్వహించారు. రైల్వే పెన్షనర్ల డిమాండ్లు వివరిస్తూ

1) వివక్షతతో కూడిన పెన్షన్ సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.

2) 8వ సీపీసీ ప్రకారం పెన్షనర్లందరికి సమాన ప్రయోజనాలను పొందేలా వ్రాతపూర్వక హామీ ఇవ్వాలని కోరారు.

3) పదవీ విరమణ తేదీల ఆధారంగా పెన్షనర్ల మధ్య భేదం చూపకూడదని కోరారు.



ఈ కార్యక్రమంలో బ్రాంచ్ చైర్మన్ ఎస్ హసన్ సాహెబ్, రేణిగుంట పట్టణ సర్పంచ్ ఆర్ నగేష్, బ్రాంచ్ కార్యదర్శి కుమార్, కార్యదర్శి జయంత్ కుమార్, ఆఫీస్ బేరర్లు జి రాజేంద్ర ప్రసాద్, అప్పారెడ్డి, బి రాజేంద్రన్, ఏ రవీంద్ర బాబు, వి షణ్ముగం, వైస్ ప్రెసిడెంట్ శ్రీ వి రామ్మూర్తి, నగరం వెంకటరమణ, జి ఏ వెంకటేష్, ఆర్ ఏ భాగ్యరాజ్, జాన్ బాబు, రవిచంద్రన్, టి శేషాద్రి, కాసిం, సి గురుమూర్తి, రతన్ రాజు, ఎస్ యం డి వాలి, తిమ్మారెడ్డి, షరీఫ్ మొదలైనవారుపాల్గొన్నారు.

జి జయంత్ కుమార్, సెక్రటరి

# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు.



**ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తాం.**

**మాజీ మంత్రి కాకాణి పై అక్రమ కేసులు ఎత్తివేయాలిలి**

**రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగ నడుస్తుందిలి**

**మైనింగ్ మాఫియా కు కాపలాదారులుగా పోలీసులు,మైనింగ్ అధికారులులి**

**జగనన్నకు జనం నీరాజనాలు**

**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు నలిగిపోతున్నారు.**

**ప్రశ్నిస్తే కేసులు పెడతారా. రాష్ట్రంలో విద్యార్థులపై కూడా దౌర్జన్యాలు జరుగుతున్నాయి.**

**రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని హామీలు ఇచ్చి నెరవేర్చటానికి భయమేస్తుంది అన్న గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు.**

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**ప్రతినిధి నాయుడుపేట. :** మాజీ మంత్రి,నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య డిమాండ్ చేశారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పాలనలో విద్యా,వైద్యం, వ్యవసాయం,ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి మాజీ సీఎం జగన్ ను అవమానపరుస్తూ, వైసిపి నాయకులను కూటమి ప్రభుత్వం టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తుందని అన్నారు. రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో పోలీసు మైనింగ్ అధికారులు ఇసకా మట్టి గ్రావెల్ మైనింగ్ మాఫియాకు కాపరదారులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మాజీ సీఎం జగన్ ఆదేశానుసారం ప్రజా సమస్యలపై గొంతుకు వినిపిస్తున్న మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమన్నారు. ఎన్నికల కౌంటింగ్ పూర్తయిన నాటి రాత్రి నుండే కూటమి నాయకులు మైనింగ్ దోపిడీ మొదలు పెట్టారని ఆరోపించారు. కూటమి నాయకులు ఇసుక మట్టి గ్రావెల్ లను అక్రమంగా తరలించి అంజని కాడికి దోచుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో లిక్కర్ ఏటీఎం నడుస్తుందన్నారు. లిక్కర్ సిండికేట్ ద్వారా లక్షలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలు నందిని కాడికి దోచుకుంటూ,సంపాదన ధ్యేయంగా పనిచేస్తూ, ప్రజా సంక్షేమం గాలికి వదిలేసారని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలలో పెన్షన్ పంపిణీ తప్ప మరి హామీ అమలు కాలేదు అన్నారు. సంపద సృష్టించి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న చంద్రబాబు అమ్మ ఒడి తల్లికి వందనం పథకాలు అమలు చేయలేకపోతున్నారని అన్నారు. వైసిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న చంద్రబాబుకు 2027లో జెమిలి ఎన్నికలు జరిగితే గుణపాఠం తప్పుతున్నారు.

మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేసే వరకు పోరాటం సాగిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం తమపై ఎన్ని అక్రమ కేసులు బనాయించినా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజా వ్యతిరేకత చోటు చేసుకోవడంతో జగన్కు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని అన్నారు. ప్రజలకు సేవ చేయడం మానేసి దోపిడీలు,దౌర్జన్యాలు, వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించడమే పనిగా రాష్ట్ర పాలన సాగుతుందన్నారు. త్వరలో బెల్ట్ షాపుల పై పోరాటం ప్రారంభమవుతుందన్నారు. ప్రజల పక్షాన నిలబడి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ ఎస్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయుడుపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కట్టా కమలాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ధారా రవి, పాలేటి నాగార్జున, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షబ్బీర్, కావేరి పాకం అశోక్ కుమార్, నియోజకవర్గ వైసిపి మహిళా అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైసిపి నాయకులు పేర్నాటి రాహుల్, షేక్ రహంతుల్లా, మెస్ భాస్కర్ రెడ్డి, దక్కిలి కృష్ణయ్య,గోవా మాధవయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# బిజినెస్

## విదేశాల్లో లిథియం బ్లాక్‌లపై కోల్ ఇండియా దృష్టి



దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి కంపెనీ కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) విదేశాల్లోని లిథియం గనులపై దృష్టి పెట్టింది. విద్యుత్ రంగ వాహనాలు, సోలార్, విండ్ పవర్‌లో లిథియం బ్యాటరీలకు డిమాండ్ పెరుగుతోన్న నేపథ్యంలో ఈ రంగంలోని అవకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థ భావిస్తోందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అర్జెంటీనా, ఆస్ట్రేలియాలో లిథియం బ్లాక్‌లను కొనుగోలు చేసేందుకు చర్చలు జరుపుతోన్నామని కోల్ ఇండియా ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) పిఎం ప్రసాద్ తెలిపారు. దీంతో క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలకు మద్దతివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ఏడాది బొగ్గు కొరత ఉండదన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 875 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 11వ ఆసియన్ మైనింగ్ కాంగ్రెస్, ఇంటర్నేషనల్ మైనింగ్ ఎగ్జిబిషన్ కర్టెన్‌రైజర్ సందర్భంగా ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. కోల్ ఇండియా కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్‌కు సహాయంగా టన్ను బొగ్గు ధరను రూ.10 పెంచడానికి ఆమోదించామన్నారు. పెంచిన ధరలు ఏప్రిల్ 16 నుంచి అమల్లోకి వస్తాయన్నారు. ఆస్ట్రేలియాలో లిథియం బ్లాక్‌ను కొనుగోలు చేసేందుకు చురుగ్గా చర్చలు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా అర్జెంటినాలోని లిథియం బ్లాక్‌ల స్వాధీనానికి తమ బృందాలు అనేకసార్లు సందర్శించాయన్నారు. ఇరు దేశాల ప్రభుత్వం మధ్య చర్చలు జరుగుతున్నాయన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, విండ్ టర్బైన్‌ల కోసం బ్యాటరీల ఉత్పత్తిలో లిథియంను కీలక ఖనిజంగా వాడుతోన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బొగ్గు సరఫరాపై ఆందోళనలపై ప్రసాద్ స్పందిస్తూ.. ఈ ఏడాది విద్యుత్ ఉత్పత్తి యూనిట్లకు బొగ్గు కొరత ఉండదని హామీ ఇచ్చారు. ప్రస్తుతం పిట్‌హెడ్‌ల వద్ద భారత బొగ్గు నిల్వలు 106 మిలియన్ టన్నులుగా ఉన్నాయన్నారు. గతేడాది లాగా కొరత ఉండదని స్పష్టం చేశారు. మొత్తం భారత బొగ్గు ఉత్పత్తిలో కోల్ ఇండియా 80 శాతం వాటాను కలిగి ఉంది.

## ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్.. నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో కొనసాగుతున్నాయి. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై ట్రంప్ సుంకాలు ప్రకటించారు. భారత్‌పై 26 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రకటనతో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 500 పాయింట్లు నష్టంతో.. నిఫ్టీ 23,200 కింద ట్రేడింగ్ మొదలుపెట్టింది. ప్రస్తుతం ఆ నష్టాల నుంచి కొంత బయటపడినా.. ఇంకా ఒత్తిడిని ఎదుర్కొంటూనే ఉన్నాయి. సెన్సెక్స్ 204 పాయింట్లు నష్టంతో 76,412.87 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 852.85 పాయింట్ల నష్టంతో 23,280.85 వద్ద కొనసాగుతున్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎంఅండ్ఎం, జొమాటో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు మాత్రమే లాభాల్లో కదలాడుతున్నాయి.

## ఆ నైపుణ్యాలు ఉంటే కోరినంత జీతం..

# క్యూ కడుతున్న టాప్ కంపెనీలు



సాధారణంగా కొన్ని ఉద్యోగాలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. వాటిలో ఉన్నతంగా ఎదగటానికి అవకాశం కలుగుతుంది. అలాంటి వారిలో 2025లో ఏఐ నిపుణులు, రిస్క్ విశ్లేషకులు, అభివృద్ధి వ్యూహకర్తలు, నియంత్రణ సమ్మతి నిపుణులు, పబ్లిక్ స్పీకర్లు ఉన్నారు. వీరందరూ మిగిలిన వారితో పోల్చితే అత్యధిక వేతనాలు పొందుతున్నారు. అయితే వీరి విధి నిర్వహణలో పోటీతత్వం ఎక్కువగా ఉంటుంది. ఏఐ అక్షరాస్యత, వాటాదారుల నిర్వహణ, ప్రాసెస్ అప్లికేషన్, గో టు మార్కెట్ తదితర వాటిని సమర్థంగా నిర్వమించాలి. ఈ నైపుణ్యాలను పెంచుకుంటే ఉద్యోగంలో ఉన్నత స్థాయిలో ఉండడంతో పాటు అత్యధిక వేతనం పొందవచ్చు. సాధారణంగా కంపెనీల యజమానులు తమ ఉద్యోగుల నుంచి కొన్ని నైపుణ్యాలను కోరుకుంటారని ఇటీవల ఓ నివేదిక వెల్లడించింది. అవి ఉంటే అత్యధిక వేతనం ఇవ్వడానికి సిద్ధపడతారు. వాటిలో ఏఐ నైపుణ్యాలు, సంఘర్షణ పరిష్కారం, అనుకూలత, వర్క్ ఫ్లో ఆప్టిమైజేషన్, వినూత్న ఆలోచన, పబ్లిక్ స్పీకింగ్ ఉంటాయి. వీటితో పాటు కస్టమర్ ఎంగేజ్ మెంట్, స్టాక్ హోల్డర్ నిర్వహణ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎంలు), వనరుల నిర్వహణ, జీటీఎం స్ట్రాటజీ తదితర వాటిని కోరుకుంటున్నారు. ప్రపంచంలో ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. అన్ని రకాల సమస్యలకు చిటికెలో పరిష్కారం చూపుతోంది. ఈ నేపథ్యంలో ఈ టెక్నాలజీని తమ పనికి అనుసంధానించగల నిపుణులకు డిమాండ్ ఎక్కువవుతోంది. సాధారణ అర్హతలతో పాటు ఏఐ నైపుణ్యం ఉన్న వారికి కంపెనీలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఇలాంటి వారికి పనిలో తక్కువ అనుభవం ఉన్నప్పటికీ 47 శాతం అధిక జీతాలు ఇస్తున్నారని ఇటీవల ఒక నివేదిక వెల్లడించింది. వ్యాపారాలు కొత్త ఉత్పత్తులతో వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ సమయంలో పలు రకాల ఆవిష్కరణలు అవసరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో బాధ్యతాయుతంగా ఆవిష్కరణలు చేయగల, దీర్ఘకాలిక విజయాన్ని అందించగల నిపుణుల కోసం కంపెనీలు ఎదురు చూస్తున్నాయి. కేవలం సాంకేతిక సామర్థ్యమే కాకుండా సాఫ్ట్ స్కిల్స్ కలిగిన ఉద్యోగులకు ఎంతో డిమాండ్ ఉంది. సమర్థంగా చర్చలు జరపడం, విభేదాలను పరిష్కరించడం, వాటాదారులను నిర్వహించడం, ఆలోచనలను స్పష్టంగా కమ్యూనికేట్ చేయడం తదితర నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులకు కంపెనీలు కోరుకుంటున్నాయి.

# రూ.61 వేలకే దిగిరానున్న బంగారం ధర!



ప్రస్తుతం బంగారం ధరలు అధికంగా ఉన్నాయి. నిపుణులు మాత్రం 2029 నాటికి 36% వరకు ధరలు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ తగ్గుదలకు ప్రధాన కారణాలు బంగారం సరఫరా పెరుగుదల, డిమాండ్ తగ్గుదల, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లలో తగ్గుదల. ఈ అంచనాల ప్రకారం, భవిష్యత్తులో బంగారం ధరలు తగ్గి, సాధారణ ప్రజలకు మరింత సరసమైనదిగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. ఈ ధరలు చూసి.. బంగారం కొనాలంటేనే జనాలు భయపడే పరిస్థితి ఉంది. ఈ ధరల పెరుగుల బంగారంపై పెట్టుబడి పెట్టేవారికి ప్రయోజనకరంగా ఉన్నా.. సాధారణ కొనుగోలుదారులకు కష్టంగా మారింది. అయితే, ఈ బూమ్ ఎక్కువ కాలం ఉండదని, రాబోయే సంవత్సరాల్లో బంగారం ధరలు భారీగా తగ్గుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కొంతమంది విశ్లేషకులు బంగారం ధరలు 36 శాతం వరకు తగ్గవచ్చని, అంటే ఔన్సుకు 2 వేల డాలర్లు వరకు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే పెట్టుబడిదారులకు పెద్ద దెబ్బ అవుతుంది, కానీ సాధారణ కొనుగోలుదారులకు ఉపశమనం లభించవచ్చు. నిపుణుల అంచనా ప్రకారం రాబోయే కాలంలో బంగారం ధర తగ్గితే భారత మార్కెట్లో 10 గ్రాములకు రూ.61,000 చొప్పున బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. 2029 నాటికి బంగారం ధర ఔన్సుకు 1,820 డాలర్లకు తగ్గుతుందని మార్నింగ్‌స్టార్ విశ్లేషకుడు జాన్ మిల్స్ గతంలో అంచనా వేశారు. కానీ ఇప్పుడు దానిని ఔన్సుకు 2,000 డాలర్లకు సవరించారు. అదే సమయంలో, 2025, 2027 మధ్య బంగారం సగటు ధర ఔన్సుకు 3,170 డాలర్లుగా అంచనా వేశారు. మిల్స్ అంచనా నిజమైతే, బంగారం ధరలు ప్రస్తుత రికార్డు స్థాయి నుంచి 36 శాతం తగ్గవచ్చు. బంగారం ధరలు తగ్గడానికి మూడు ప్రధాన కారణాలు ఉంటాయని మిల్స్ అంటున్నారు. అందులో మొదటిది బంగారం సరఫరాలో పెరుగుదల. బంగారం ధరలు పెరగడం వల్ల మైనింగ్ కంపెనీలు ఉత్పత్తిని పెంచాయి. మార్కెట్లో బంగారం సరఫరా పెరిగినప్పుడు, దాని ధరలపై ఒత్తిడి పెరుగుతుంది. దీనితో పాటు, రీసైకిల్ చేయబడిన బంగారం పరిమాణం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు, ఇది మార్కెట్లో అదనపు సరఫరాను పెంచుతుంది. ఇవి ధరలు తగ్గడానికి కారణం కావచ్చు. అలాగే డిమాండ్ తగ్గవచ్చు. ఈ సంవత్సరం, పెట్టుబడిదారులు, కేంద్ర బ్యాంకులు బంగారాన్ని సురక్షితమైన ఆస్తిగా భావించి భారీగా కొనుగోలు చేశాయి, అయితే ఈ ధోరణి ఎక్కువ కాలం కొనసాగదని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, బంగారం కోసం ఈ విపరీతమైన డిమాండ్ తగ్గే అవకాశం ఉందని కొన్ని సూచనలు ఉన్నాయి.

# స్పోర్ట్స్

## 80 రన్స్‌తో ఘన విజయం
## సన్‌రైజర్స్‌కు హ్యాట్రిక్ ఓటమి
## చెలరేగిన వెంకటేశ్ అయ్యర్
## వైభవ్ ఆరోరా, వరుణ్‌లకు మూడేసి వికెట్లు




**కోల్‌కతా:** భారీ స్కోర్లకు మారుపేరుగా నిలిచే సన్‌రైజర్స్ హైదాబాద్‌కు ముచ్చటగా మూడో ఓటమి. ఎప్పటిలాగే మరోసారి బ్యాటర్ల వైఫల్యం రైజర్స్‌ను దెబ్బతీసింది. అటు ముంబై చేతిలో ఘోర ఓటమి తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) మాత్రం ఘనంగా పుంజుకుంది. అన్ని విభాగాల్లో అద్భుతంగా రాణించిన ఈ జట్టు గురువారం సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 80 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. రైజర్స్‌పై కేకేఆర్‌కు ఇది వరుసగా ఐదో గెలుపు. ముందుగా కోల్‌కతా 20 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్ (29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 60), రఘువంశీ (32 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 50) అర్ధసెంచరీలతో సత్తా చాటగా, కెప్టెన్ అజింక్యా రహానె (27 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సర్లతో 38), రింకూ సింగ్ (17 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 32 నాటౌట్) అదరగొట్టారు. ఛేదనలో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (3/22), పేసర్ వైభవ్ అరోరా (3/29)ల ధాటికి సన్‌రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకే కుప్పకూలింది. క్లాసెన్ (33), కమిందు మెండిస్ (27) ఫర్వాలేదనిపించారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా వైభవ్ అరోరా నిలిచాడు.

వికెట్లు టపటపా..: భారీ ఛేదనలో సన్‌రైజర్స్ బ్యాటర్లు పూర్తిగా తేలిపోయారు. వరుస విరామాల్లో వికెట్లు తీసిన కేకేఆర్ బౌలర్లు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ధనాధన్ హిట్టింగ్‌తో చెలరేగే ఓపెనర్లు హెడ్ (4), అభిషేక్ (2)లతో పాటు ఇషాన్ కిషన్ (2) తొలి మూడు ఓవర్లలోనే పెవిలియన్ చేరారు. అప్పటికి జట్టు స్కోరు 9 పరుగులు మాత్రమే. తొలి మ్యాచ్ ఆడిన పేసర్ వైభవ్ ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే హెడ్‌ను అవుట్ చేయగా.. తన తర్వాతి ఓవర్‌లోనే ఇషాన్ పనిబట్టాడు. రెండో ఓవర్ లో అభిషేక్‌కు హర్షిత్ రాణా షాకిచ్చాడు. ఈ దశలో నితీశ్ (19), కమిందు నాలుగో వికెట్‌కు 35 పరుగులు జోడించా రు. ఏడో ఓవర్‌లో కమిందు 6,4,6తో చెలరేగినప్ప టికీ నితీశ్ వికెట్‌ను కోల్పోయింది. కుదురుకు న్నట్టు కనిపించిన కమిందు స్పిన్నర్ నరైన్ ఓవర్‌లో వెనుదిరిగాడు. ఇక, వరుణ్ రాకతో రైజర్స్ ఇబ్బందులు పెరిగాయి. ముందుగా అనికేత్ (6)ను వరుణ్ అవుట్ చేశాడు అయితే క్రీజులో క్లాసెన్ ఉండడంతో రైజర్స్ ఆశలు వదులుకోలేదు. అందుకు తగ్గట్టే అతడు కూడా భారీ షాట్లతో చెలరేగాడు. 14వ ఓవర్‌లో రెండు వరుస సిక్సర్లతో జోరు చూపాడు. కానీ వైభవ్ అతడిని కూడా వెనక్కి పంపి కేకేఆర్ విజయాన్ని ఖాయం చేశాడు. ఆ తర్వాత 16వ ఓవర్‌లో వరుణ్ వరుసగా రెండు వికెట్లు తీయగా.. ఆ వెంటనే రస్సెల్ చివరి వికెట్‌ను పడగొట్టి 20 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించాడు.

**చివర్లో జోరు..:** టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు డికాక్ (1), నరైన్ (7) మరోసారి విఫలమయ్యారు. 16 పరుగులకే ఈ జోడీ వెనుదిరిగినా మిడిలార్డర్ ఆదుకునే ప్రయత్నం చేసింది. అయితే 15వ ఓవర్లలో జట్టు 122/4తో ఉన్న దశలో 180 స్కోరు కూడా కష్టమే అనిపించింది. కానీ చివర్లో వెంకటేశ్ అయ్యర్ విధ్వంసానికి జట్టు అద్భుతంగా పుంజుకుని సవాల్ విసిరే స్కోరు సాధించింది. డెత్ ఓవర్లలో రైజర్స్ బౌలర్ల వైఫల్యం కారణంగా ఆఖరి ఐదు ఓవర్లలో కేకేఆర్ 78 పరుగులు రాబట్టింది. ఆరంభంలో కెప్టెన్ రహానె ఎదురుదాడికి దిగి బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాడు. అతడికి యువ బ్యాటర్ రఘువంశీ చక్కటి సహకారం అందించడంతో కేకేఆర్ స్కోరు గాడిన పడింది. రహానె వీలుచిక్కినప్పుడల్లా అద్భుత సిక్సర్లతో ఆకట్టుకున్నాడు. వీరి జోరుకు పవర్‌ప్లేలో 53/2 స్కోరుతో ఫర్వాలేదనిపించింది. 11వ ఓవర్‌లో రఘువంశీ వరుసగా 6,4 బాదినా.. రహానె వికెట్‌ను కోల్పోయింది. దీంతో మూడో వికెట్‌కు 81 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే 30 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసిన రఘువంశీని స్పిన్నర్ కమిందు అవుట్ చేశాడు. ఐపీఎల్‌లో అతడికిదే తొలి వికెట్. అంతకుముందే అతడిచ్చిన సులువైన క్యాచ్‌ను నితీశ్ జారవిడిచాడు. ఈ స్థితిలో వెంకటేశ్ అయ్యర్-రింకూ సింగ్ జోడీ బాధ్యత తీసుకుంది. అయితే పిచ్‌ను అర్థం చేసుకునేందుకు వీరు కాస్త సమయం తీసుకోవడంతో 12-15 ఓవర్ల మధ్య 25 పరుగులే వచ్చాయి. కానీ 16వ ఓవర్‌లో చెరో ఫోర్‌తో పరుగుల వేట మొదలైంది. హర్షల్ వేసిన ఆ ఓవర్‌లో రింకూ హ్యాట్రిక్ ఫోర్లు బాదాడు. 18వ ఓవర్‌లో అయ్యర్ 4,4.. రింకూ సిక్సర్‌తో 17 రన్స్ వచ్చాయి. కమిన్స్ వేసిన ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లోనైతే అయ్యర్ 4,6,4,4తో 21 రన్స్ రాబట్టాడు. అటు 25 బంతుల్లోనే ఎస్ఆర్‌హెచ్‌పై వరుసగా మూడో ఫిఫ్టీని కూడా పూర్తిచేశాడు. అలాగే చివరి ఓవర్‌లో తొలి రెండు బంతులను 6,4గా మలిచినా మూడో బంతికి అనికేత్ క్యాచ్‌తో అయ్యర్ వెనుదిరిగాడు. అప్పటికే ఐదో వికెట్‌కు 41 బంతుల్లోనే 91 పరుగుల భారీ భాగస్వామ్యం జత చేరింది. ఇదే ఓవర్‌లో రస్సెల్ (1) రనౌటైనా 13 రన్స్ చేసిన కేకేఆర్ 200 మార్క్‌ను అందుకోగలిగింది.

### స్కోరుబోర్డు


కోల్‌కతా: డికాక్ (సి) జీషన్ (బి) కమిన్స్ 1, నరైన్ (సి) క్లాసెన్ (బి) షమి 7, రహానె (సి) క్లాసెన్ (బి) జీషన్ 38, రఘువంశీ (సి) హర్షల్ (బి) కమిందు 50, వెంకటేశ్ (సి) అనికేత్ (బి) హర్షల్ 60, రింకూ (నాటౌట్) 32, రస్సెల్ (రనౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 20 ఓవర్లలో 200/6బీ వికెట్ల పతనం: 1-14, 2-16, 3-97, 4-106, 5-197, 6-200బీ బౌలింగ్: షమి 4-0-29-1, కమిన్స్ 4-0-44-1, సిమర్‌జీత్ 4-0-47-0, జీషన్ 3-0-25-1, హర్షల్ 4-0-43-1, కమిందు 1-0-4-1.

సన్‌రైజర్స్: హెడ్ (సి) హర్షిత్ (బి) వైభవ్ 4, అభిషేక్ (సి) వెంకటేశ్ (బి) హర్షిత్ 2, ఇషాన్ (సి) రహానె (బి) వైభవ్ 2, నితీశ్ (సి) నరైన్ (బి) రస్సెల్ 19, కమిందు (సి/సబ్) అనుకూల్ (బి) నరైన్ 27, క్లాసెన్ (సి) అలీ (బి) వైభవ్ 33, అనికేత్ (సి) వెంకటేశ్ (బి) వరుణ్ 6, కమిన్స్ (సి) హర్షిత్ (బి) వరుణ్ 14, హర్షల్ (సి అండ్ బి) రస్సెల్ 3, సిమర్‌జీత్ (బి) వరుణ్ 0, షమి (నాటౌట్) 2బీ ఎక్స్‌ట్రాలు: 8బీ మొత్తం: 16.4 ఓవర్లలో 120 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 1-4, 2-9, 3-9, 4-44, 5-66, 6-75, 7-112, 8-114, 9-114, 10-120బీ బౌలింగ్: వైభవ్ అరోరా 4-1-29-3, హర్షిత్ రాణా 3-0-15-1, వరుణ్ చక్రవర్తి 4-0-22-3, రస్సెల్ 1.4-0-21-2, నరైన్ 4-0-40-1.

## ముంబైని వదిలేసి.. సూర్యకుమార్ కూడా గోవా వెళ్తున్నాడా?



**ముంబై :** టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా ముంబై జట్టును వీడనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముంబైని వదిలేసి అతను దేశవాళీ క్రికెట్‌లో గోవా జట్టు తరపున ఆడనున్నట్లు రూమర్స్ వ్యాపిస్తున్నాయి. ముంబై జట్టుకు చెందిన మరో క్రికెటర్ జైస్వాల్.. వచ్చే సీజన్ గోవా జట్టుకు ఆడనున్న విషయం తెలిసిందే. జైస్వాల్ తరహాలోనే సూర్యకుమార్ యాదవ్ కూడా వెళ్తున్నట్లు ఊహాగానాలు వినిపించాయి. అయితే ఆ వార్తలకు ముంబై క్రికెట్ సంఘం చెక్ పెట్టేసింది. ముంబై జట్టుకే ఆడేందుకు సూర్య కట్టుబడి ఉన్నట్లు ఎంసీఏ స్పష్టం చేసింది. సూర్యకుమార్ గురించి సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న రూమర్స్ గురించి తెలుసు అని ఎంసీఏ చెప్పింది. ఆ వార్తల్లో వాస్తవం లేదని ఎంసీఏ కార్యదర్శి అభయ్ హదాప్ పేర్కొన్నారు. సూర్యకుమార్‌తో ఇవాళ ఉదయం ఎంసీఏ అధికారులు ఈ అంశం గురించి చర్చించారు. గోవాకు సూర్య వెళ్తున్నట్లు వస్తున్న వార్తలు నిరాధారమైనవని పేర్కొన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దు అని ఎంసీఏ అధికారులు కోరారు. ప్లేయర్లకు సపోర్టు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ముంబై జట్టుకు ఆడుతున్న సూర్యకుమార్ ఇవాళ అయోధ్య రామాలయాన్ని విజిట్ చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల క్రికెటర్ జైస్వాల్.. ముంబై నుంచి గోవా జట్టుకు వెళ్తున్న విషయం తెలిసిందే. జైస్వాల్ చేసిన రిక్వెస్ట్‌ను ముంబై క్రికెట్ సంఘం వెంటనే ఆమోదించింది. దీంతో 2025-26 సీజన్ నుంచి జైస్వాల్ గోవా తరపున దేశవాళీ క్రికెట్ ఆడనున్నాడు.




# 'హారర్' సినిమా సూపర్‌హిట్.. పార్ట్-3 కోసం లైన్ క్లియర్

కోలీవుడ్ దర్శకుడు అజయ్ జ్ఞానముత్తుకు గుర్తింపు తెచ్చిపెట్టిన చిత్రం 'డీమాంటీ కాలనీ' తెలుగులో కూడా ఈ సినిమాకు మంచి గుర్తింపు దక్కింది. అరుళ్ నిధి కథానాయకుడిగా నటించిన ఈ హారర్ కథా చిత్రం 2015లో విడుదలై అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో అజయ్ జ్ఞానముత్తు 9 ఏళ్ల తర్వాత డీమాంటీ కాలనీకి సీక్వెల్ చేశారు. ఇందులోనూ నటుడు అరుళ్ నిధినే కథానాయకుడిగా నటించారు. ఆయనకు జంటగా నటి ప్రియా భవానీ శంకర్ నటించారు. అరుణ్ పాండ్యన్, నటి మీనాక్షి గోవిందరాజన్ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. పార్ట్ 1 కంటే మరింత భారీ బడ్జెట్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన ఈ చిత్రం గత ఏడాది తెరపైకి వచ్చి సూపర్ హిట్ అయ్యింది.కాగా ఈ చిత్రానికి పార్ట్ -3 ఉంటుందని చివరిలో లీడ్ ఇచ్చారు. దీంతో డీమాంటీ కాలనీ సీక్వెల్ గురించి ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. దీంతో ఆ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్ తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ప్రస్తుతం డిమాంటీ కాలనీ %-%3 చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించి చిత్రాన్ని వచ్చే ఏడాది విడుదల చేయడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కాగా ఇందులోనూ అరుళ్ నిధినే హీరోగా నటించనున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది.





# హీరోకి సక్సెస్ లేకుంటే ఇబ్బందులు తప్పవు

ఏ హీరోకైనా సక్సెస్, ఒక మార్కెట్ ఉండాలి. లేకుంటా ఆయన సినిమాల రిలీజ్ లకు ఇబ్బందులు తప్పవు. ఆరేళ్ల క్రితం నా సినిమాలు సరిగా ఆడకపోవడం వల్ల అప్పుడు నటించిన 28 డిగ్రీ మూవీకి బిజినెస్ జరగలేదు. ప్పటికి థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇంతగా లేవు. ఇది లవ్ అండ్ థ్రిల్లర్ కాబట్టి సినిమా ఎవరికి చూపించినా కొన్ని ఛేంజెస్ చెప్పేవారు. సినిమాలో అది మార్చు ఇది మార్చు అని డైరెక్టర్ గారిని చాలా ఇబ్బంది పెట్టారు. ఓటీటీల్లో కూడా సరైన ఆఫర్స్ రాలేదు.పొలిమేర సక్సెస్ తర్వాత ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి గారు 28 డిగ్రీ సినిమా చూసి ఇంత మంచి ఎమోషన్, డ్రామా ఉన్న సినిమాను ఎందుకు రిలీజ్ చేయలేదు, నేను రిలీజ్ చేస్తా అని ముందుకొచ్చారు. 28 డిగ్రీ థియేటర్ లోనే కాదు రేపు టీవీ, ఓటీటీ ఏ వేదిక మీద రిలీజైనా ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది' అన్నారు యంగ్ హీరో నవీన్ చంద్ర అన్నారు. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా 28 డిగ్రీ ఈ చిత్రాన్ని ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీతో రూపొందించారు "పొలిమేర" ఫేమ్ డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్. '28 డిగ్రీ చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై యంగ్ ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. నవీన్ చంద్ర సరసన షాలినీ వడ్నికట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ నెల 4న థియేటర్స్‌లో విడుదల ?కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరో నవీన్‌చంద్ర మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. ఆరేళ్ల కిందట ఈ మూవీ జర్నీ బిగిన్ అయ్యింది. ఒకరోజు రెస్టారెంట్ లో ఉండగా డా. అనిల్ విశ్వనాథ్ కలిసి తన దగ్గర స్టోరీ ఉందని చెప్పారు. రెండ్రోజుల తర్వాత కథ విన్నాను. చాలా యూనిక్ గా అనిపించింది. 28 డిగ్రీల టెంపరేచర్ లో తన జీవిత భాగస్వామిని కాపాడుకునే వ్యక్తి కథ ఇది. ఈ క్రమంలో ఆ జంట చేసిన ఎమోషనల్ జర్నీ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఆసక్తికరంగా సాగుతుంది. వినగానే ఈ కథ కొత్తగా ఉందని అనిపించింది. అప్పటికి నాపై అందాల రాక్షసి మూవీ ఎఫెక్ట్ చాలా ఉండేది. ఆ మూవీ తర్వాత కొన్ని వేరే జానర్ మూవీస్ చేసినా లవ్ స్టోరీ మూవీస్ లో ఎక్కువ ఆఫర్స్ వచ్చేవి. "28ళీ%జ%" సినిమాను బిగిన్ చేశాం. ఆ మూవీలో నేను తప్ప మిగతా అంతా కొత్త వాళ్లే. ఫస్ట్ డే షూటింగ్ తర్వాత డైరెక్టర్ అనిల్ మూవీని బాగా తెరకెక్కించగలడనే నమ్మకం ఏర్పడింది. 28 డిగ్రీ సినిమా రెండు ప్రాంతాల్లో జరుగుతుంది. ఒకటి వైజాగ్, రెండోది జార్జియా. ఫస్ట్ అమెరికా అనుకున్నాం కానీ ఆ టైమ్ లో విదేశీ ఆర్టిస్టులకు ఎంట్రీ కష్టంగా ఉండేది. జార్జియా వెళ్లినప్పుడు కూడా రెండుసార్లు రిజెక్ట్ అయి వెనక్కి వచ్చాం. ఆ తర్వాత లోకల్ గా ఈ వార్త బాగా ప్రచారం కావడంతో మళ్లీ చిత్రీకరణకు పర్మిషన్ ఇచ్చారు. మన కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా సమస్య ఉంటే మనం ఎంతో జాగ్రత్తగా చూసుకుంటాం. అప్పుడు కష్టం కూడా ఇష్టంగా మారుతుంది. మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ అయిన కార్తీక్, అంజలి ప్రేమించుకుని పెళ్లి చేసుకుంటారు. వాళ్లిద్దరు డాక్టర్స్ గా సెటిల్ అవుతారు. అయితే అంజలికి అనారోగ్య సమస్య వల్ల ఆమెను 28 డిగ్రీ టెంపరేచర్ లోనే చూసుకోవాలి. ఇలా నిజంగా ఎవరికీ జరగదు. పుస్తకాల్లో ఉన్న ఒక థియరీని తీసుకుని దాన్ని సినిమాటిక్ గా మలిచారు మా డైరెక్టర్. డాక్టర్ కాబట్టి అనిల్ విశ్వనాథ్ సినిమాలో మెడికల్ టర్మ్స్ చాలా డీటెయిల్డ్ గా రాశారు. కోవిడ్ తర్వాత థ్రిల్లర్స్, యాక్షన్ మూవీస్ ఎక్కువయ్యాయి. మూవీస్ లో హింస పెరిగింది. సొసైటీలో కూడా హింస పెరిగింది. ఎక్కడ చూసినా క్రైమ్ న్యూస్ వింటూనే ఉన్నాం. సినిమాల్లోనూ అలాంటి క్రైమ్స్ చూసేందుకు ప్రేక్షకులు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. నేను హీరోగా చేసే సినిమాలకు ప్రొడక్షన్ సైడ్ స్ట్రాంగ్ గా ఉన్నారా లేదా అని చూసుకుంటున్నాను. క్యారెక్టర్స్ చేస్తే అది లైఫ్ లీడ్ చేయడానికి, కొంత డబ్బు సంపాదించడానికి, నా క్రాఫ్ట్ ను కెరీర్ ను లైఫ్ ను బ్యాలెన్స్ చేసుకుంటూ చేస్తున్నా. అరవింద సమేత వీర రాఘవలో నేను చేసిన క్యారెక్టర్ కు చాలా మంచి పేరొచ్చింది. నా కెరీర్ కు టర్నింగ్ పాయింట్ అయ్యింది. ఇప్పుడు అదే బ్యానర్ లో రవితేజ హీరోగా నటిస్తున్న మాస్ జాతర చిత్రంలో ఓ సరికొత్త క్యారెక్టర్ లో నన్ను చూస్తారు.




# ఆ సీన్ కావడం వల్లే తప్పలేదు

డీజే టిల్లుతో ఒక్కసారిగా స్టార్‌గా మారిన టాలీవుడ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ. గతేడాది టిల్లు స్క్వేర్‌తో మరో అభిమానులను మెప్పించిన సిద్ధు సినిమాతో అలరించేందుకు రెడీ అయిపోయాడు. సిద్ధు- బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో వస్తోన్న సరికొత్త యాక్షన్ మూవీ జాక్. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో హీరో సిద్ధు మాట్లాడారు. మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. అయితే జాక్ ట్రైలర్‌లో ఎక్కువగా బూతు పదాలు ఉపయోగించడంపై సిద్ధును ప్రశ్నించారు. అవును.. బూతులు వాడాం.. కానీ అక్కడ సీన్‌కు తగినట్లుగానే పెట్టాల్సి వచ్చిందని సిద్ధు అన్నారు. ఈ విషయంలో హీరో క్యారెక్టర్‌కు.. ఆ సమయంలో ఎమోషన్‌కి ఆ డైలాగ్స్ పెట్టామని తెలిపారు. పీక్ క్లైమాక్స్ కావడంతో ఆ ఎమోషన్‌కు అది కరెక్ట్ అని అలా చేసినట్లు సిద్ధు వెల్లడించారు. అలాగే మీ మూవీ సెన్సార్ పూర్తయిందా? అని ప్రశ్నించగా.. ఆ విషయం తనకు ఇంకా తెలియదని బదులిచ్చారు. కాగా.. ఈ చిత్రంలో సిద్ధు సరసన బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించింది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్, బాపినీడు నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఈ నెల 10న థియేటర్లలో సందడి చేయనుంది.